

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక
CELEBRATING 12TH YEAR ANNIVERSARY
సంపుటి : 12 సంచిక : 75 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 24 మే 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్


1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్




## ఉగ్రవాదుల ఉత్పత్తి కేంద్రం పాకిస్థాన్

● అక్కడి ప్రభుత్వం,ఆర్మీ పెంచి పోషిస్తున్నాయి
● నెదర్లాండ్స్ పర్యటనలో విదేశాంగ

02



న్యూఢిల్లీ,మే 23(సమయజ్యోతి): దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఘటన జరిగిన ప్రతిసారీ తమకేమీ తెలియదన్నట్లు నటిస్తున్నదని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మండిపడ్డారు. తమ నేలపై ఉగ్రవాదం లేదంటూ పాకిస్థాన్ చేస్తున్న ప్రకటనలను ఆయన ఖండించారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో పాకిస్థాన్ ప్రభుత్వంతోపాటు ఆ దేశ సైన్యం కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యూరప్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంలో భాగంగా నెదర్లాండ్స్‌లో మంత్రి జై శంకర్ పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి జై శంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన జాబితాలోని ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారన్నారు. వారంతా పెద్దపెద్ద నగరాల్లో నివసిస్తున్నారని చెప్పుకొచ్చారు. అక్కడి నుంచే వారు ఈ ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వారి చిరునామాలే కాదు.. ఎవరెవరితో వారు సంబంధాలు నెరుపుతున్నారో కూడా పాక్ ప్రభుత్వానికి తెలుసని వెల్లడించారు. అంతేకాదు వారంతా పట్టపగలు పాకిస్థాన్‌లో బహిరంగంగా తిరుగుతున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ వైఖరిని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయంలో భారత్ ఒక ఖచ్చితమైన ముగింపును మాత్రం కోరుకుంటుందన్నారు. తమకు పాకిస్థాన్‌పై ఆగ్రహం లేదని.. కానీ ఉగ్రవాదంపై ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.



ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం

ఢిల్లీలో బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా

## ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తి లేదు

2 లో

న్యూఢిల్లీ,మే 23(సమయజ్యోతి): ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ది చెప్పడమే గాకుండా, భారత సైనిక శక్తి పాటవాన్నిప్రపంచానికి తెలియ చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు.

## బెంగుళూరు లోనూ కరోనా కలకలం

తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ



బెంగళూరు, మే 23 (సమయజ్యోతి): కర్నాటక రాజధాని బెంగళూరులో ఓ తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఆ చిన్నారికి మే 22న ర్యాపిడ్ యాంటీజెన్ టెస్ట్(ఆర్ఎటి) చేయగా పాజిటివ్ అని తేలిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి హర్ష్ గుప్తా వెల్లడించారు. 'రోగిని బెంగళూరులోని కలాసిపాల్యలోని వాణి విలాస్ హాస్పిటల్‌లో చేర్చాం. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. బెంగళూరు రూరల్ జిల్లాలోని హోస్‌కోటెకు చెందింది ఆ చిన్నారి అని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. కర్నాటకలో 16 కోవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండు రావు మే 21న ధృవీకరించారు. కాగా ఇండియాలో మే 19 నాటికి మొత్తం 257 కోవిడ్19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు- తేలింది.

నిమ్జ్ భూ బాధితులకు

## న్యాయం చేస్తాం

ఎన్నికలప్పడే రాజకీయాలు...అందరినీ కలుపుకుని పోతా

రాష్టాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా

కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి

వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే

జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



సంగారెడ్డి,మే 23(సమయజ్యోతి): ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

2 లో

## పదవీవిరమణ రోజూ 11 తీర్పులు

## చరిత్ర సృష్టించిన జస్టిస్ ఓకా

న్యూఢిల్లీ,మే 23(సమయజ్యోతి): సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎఎస్ ఓకా చరిత్ర సృష్టించారు. తన పదవీ విరమరోజు సాంప్రదాయాల్ని పక్కనపెట్టి పనే పరమావధి అని చేసి చూపించారు. ఎంతో ప్రేమ ఉన్న తన తల్లిని కోల్పోయి ఒక్క రోజు కూడా గడవగముందే కోర్టుకు హాజరయ్యారు. అంతేకాదు, ఏకంగా చివరి రోజున 11 తీర్పులు ఇచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓకా శుక్రవారం పదవీ విరమణ చేయబోతున్నారని బార్ అండ్ బెంచ్ ప్రకటించింది. దీనికి ముందు రోజు ముందు ఓకా తన తల్లి చనిపోవడంతో అంత్యక్రియలకు హాజరు కావడానికి ముంబైకి బయలుదేరి వెళ్లారు. ఒక్క రోజులోనే ఢిల్లీకి తిరిగివచ్చి కోర్టుకు హాజరయ్యారు. పదవీ విరమణ రోజున పని చేయకూడదనే సంప్రదాయాన్ని పక్కనపెట్టి జస్టిస్ ఓకా తన సాధారణ బెంచ్‌లో భాగంగా 11 తీర్పులు వెలువరించారు. తర్వాత చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌తో కలిసి ఉత్సవ బెంచ్‌కి వెళ్లారు. ఈ వారం ప్రారంభంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన ఓకాకు సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ అభినందన సభ ఏర్పాటు చేసింది. ఆ సభలో జస్టిస్ ఓకా మాట్లాడుతూ చివరి రోజున పని చేయకూడదనే సంప్రదాయంతో తాను ఏకీభవించనని సభా ముఖంగా ప్రకటించారు. పదవీ విరమణ చేసే న్యాయమూర్తి చివరి రోజున పని చేయకూడదనే సుప్రీంకోర్టులో అనుసరించే ఒక సంప్రదాయాన్ని నేను ఆమోదించను. ఆ సంప్రదాయాన్ని వదిలించు కోవడానికి మనకు కొంత సమయం పడుతుంది, కానీ కనీసం చివరి రోజున నేను రెగ్యులర్ బెంచ్‌లో కూర్చుని కొన్ని తీర్పులు ప్రకటించడంలో నాకు సంతృప్తి ఉందని ఆయన చెప్పారు.

## వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

లేఖను సృష్టించాల్సిన పని రేవంత్‌కు ఎందుకు?

బిఆర్ఎస్ డ్రామాలో భాగమే కవిత లేఖ: కోమటిరెడ్డి

హైదరాబాద్,మే 23(సమయజ్యోతి): ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ- చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు.

2లో.



## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

సామాజిక సమస్యలపై స్పందించిన అదాల భామలు

హైదరాబాద్,మే23(సమయజ్యోతి): 72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు.



మొదటిపేజీ తరువాయి

# ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తి లేదు

ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రయిక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది. ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రయిక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తరవాత తగిన గుణపాఠం చెబుతామని ప్రదాని బీహార్‌లో ప్రకటించారని, అందుకు అనుగుణంగానే ఉగ్ర శిబిరాలపై దాడి చేశామని అన్నారు. కానీ పాక్ మాత్రం జనావాసాలు, విమాన స్థావరాలపై దాడులకు తెగించిందని అన్నారు. వాటిని మన రక్షణ దళాలలు సమర్థంగా తిప్పికొట్టడమే గాకుండా పాక్ కోలుకోలేని విధంగా జవాబిచ్చామని అమిత్ షా అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఉగ్రవాదుల ఉత్పత్తి కేంద్రం పాకిస్థాన్

పాకిస్థాన్‌లో లెక్కలేనన్ని ఉగ్రవాద స్థావరాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. అలాంటి పాకిస్థాన్.. తమ దేశానికి ఉగ్రవాదంతో ఎటువంటి సంబంధం లేదంటూ చెప్పడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. ఇరు దేశాల మధ్య కాల్పులు విరమణ ఒప్పందం ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదం ఇదే రీతిగా కొనసాగితే.. ఆ తర్వాత భారత్ నుంచి ఎదురయ్యే పరిణామాలను ఆ దేశం తప్పక ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి జై శంకర్ హెచ్చరించారు. అలాగే భారత్‌కు ఉగ్రవాదం, జమ్మూకాశ్మీర్ అంశాలు వేర్వేరని స్పష్టం చేశారు. ఉగ్రవాదం అనేది స్వతంత్రమైనది. అదే విధంగా పూర్తిగా ఆమోదయోగ్యం కాని అంతర్జాతీయ నేరమన్నారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించకూడదని ఆయన పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు భారత్, పాకిస్థాన్‌ల మధ్య మధ్యవర్తిత్వానికి నెరపడానికి అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకు వచ్చినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ట్రంప్ మధ్యవర్తిత్వాన్ని భారత్ తోసిపుచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాశ్మీర్ అంశంలో మూడో ప్రమేయాన్ని తాము అంగీకరించబోమని కూడా మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో ఉగ్రవాదం, పివోకెలపైనే తమ చర్చలు ఉంటాయని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు–బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? భారాసలో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

మొదటిపేజీ తరువాయి

# మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు–కున్నారు. ఇక, ఈ పోటీ–ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ–దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి–కై–నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు–న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

మొదటిపేజీ తరువాయి

# నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం

జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టు కుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ–శ్వరులను చేసేందుకు కంకణం కట్టు–కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు– కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు– వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు–న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఐఐఊర, ఇఊర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

## డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని

## కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మే 23(సమయజ్యోతి):** కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ–డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్–ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు.ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమి కప్పుకుని పడుకుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమీ సాధించలేరని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు... ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న. 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం రాష్ట్రంతో ఒప్పందం. ఇంకా అదనంగా తీసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.. ధాన్యం సేకరణ లో రాష్ట్ర ప్రభుత్వం పై నయా పైసా భారం పడదు. అదనపు సెంటర్ లు అయినా ఓపెన్ చేసి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయనే నమ్మకం నాకు లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన బీజేపీ సిద్ధమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఢిల్లీకి రేవంత్ కప్పం కడుతున్నారని పునరుద్ఘాటించారు.

## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

### రేవంత్ బండారం బట్టబయలైందన్న కెటిఆర్

**హైదరాబాద్,మే 23(సమయజ్యోతి):** నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి,– పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు–న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అ–టె–న్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమిషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు.30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టు–కుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ–చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది..జై తెలంగాణ..జై కెసిఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.


దక్షిణ మధ్య రైల్వే

Follow us on X @SCRailwayindia

S.C రైల్వే యొక్క టెండర్ నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్‌లో చూడవచ్చు: www.scr.indianrailways.gov.in

**టెండర్ నెం. Y/SG/36/2025-26/05 నాటి 21.05.2025** PUB/0591

భారత అధ్యక్షుడు తరపున, సెనియోర్. డివిజన్ సిగ్నల్ & టెలికామ్ ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే, సెకిందరాబాద్ 23.06.2025 యొక్క 11.30 గంటల వరకు ఇ-సేకరణ ద్వారా ఈ క్రింది పనుల కోసం ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తుంది.

S.No: 01. టెండర్ నెం: Y/SG/36/2025-26/05 పని పేరు: M/S రావెల్ ఎలక్ట్రానిక్స్ యొక్క 29 ఫైర్ అలారం వ్యవస్థలకు వార్షిక నిర్వహణ ఒప్పందం (సమగ్ర) హైదరాబాద్ విభాగంలో రెండేళ్ల కాలానికి చేస్తుంది. సుమారు విలువ: 5220000 EMD: 104400

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం. ఇంజనీర్, హైదరాబాద్

**టెండర్ నెం .05/2025-26/sr.dee /tr/hyb, తేదీ: 22.05.2025** PUB/0596

Sr.dee/tr/hyb అనేది భారతదేశం అధ్యక్షుడి కోసం మరియు తరపున టెండర్ నెంబర్ 05/2025-26/sr.dee/tr/hyb, dt: 22.05.2025, ముగింపు తేదీ: 13.06.2025, 15: 00 గంటలకు వ్యతిరేకంగా పనిచేస్తుంది. బిడ్డర్లు వారి అసలు/సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అందుకున్న అందుకున్న ఏదైనా మాన్యువల్ ఆఫర్ విస్మరించబడుతుంది.

S.No: 01 పని యొక్క వివరణ: టెండర్ నెం. 05/2025-26/sr.dee/tr/hyb: హైదరాబాద్ డివిజన్: హైబ్ డివిజన్: రెండు సంవత్సరాల కాలానికి NZB, KCG, TMX & GWD వద్ద 8-వీలర్ టవర్ కార్ల యొక్క 4 NOS యొక్క డీజిల్ ఇంజిన్ల వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్ (AMC) మరియు B, C మరియు D తనిఖీలు. ఖర్చు: 82,30,619.60 EMD: 1,64,600/- పూర్తి కాలం: 02 సంవత్సరాలు (24 నెలలు) ముగింపు తేదీ: 13.06.2025

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in నోటీసు బోర్డు స్థానం టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడవచ్చు: Sr.dee/tr/Hyb, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్ - 500025 కార్యాలయం.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ట్రాక్షన్), హైదరాబాద్

A0735

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు ఇటెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించం


# గుండెపోటుతో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత మృతి-

## - అంత్యక్రియల్లో పాల్గొన్న సుగుణక్క

**జన్నారం 23 మేసమయజ్యోతి**

జైనూర్ ఐసిడిఎస్ కార్యాలయంలో గ్రేట్ 2 సూపర్వైజర్ గా పని చేస్తున్న సుజాత గురువారం గుండెపోటుతో మృతి చెందారు.ఉట్నూర్ మండలం శ్యాంపూర్– గోదారిగూడలో శుక్రవారం కుటుంబ సభ్యులు అంతక్రియలునిర్వహించారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క గోదారి గూడలోని వారి ఇంటికి వెళ్లి పార్థీవ దేహానికి నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకముందు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సుజాత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. విధుల పట్ల నిక్కచ్చిగా ఉండే సుజాత గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు.సుగుణక్క వెంట మాజీ వైస్ ఎంపీపీ బాలాజీ దావులే,మాజీ సర్పంచ్ జగదీష్ జాదవ్, నాయకులు సంతోష్ జాదవ్, స్వామి,రవి తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

మెండోర మండల కేంద్రానికి చెందిన తుమ్మల భూదేవి, గత 4 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. ఆమె మృతదేహానికి అంత్యక్రియల నిర్వహణకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి 10000 ఆర్థిక సహాయాన్ని కార్యకర్తల చేతుల మీదుగా అందజేశారు. ఇదే గ్రామంలో లక్కంపల్లి రమేష్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందగా, ఆ మృతిని అంత్యక్రియల నిర్వహణ కోసం ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి 5 వేల ఆర్థిక సాయం, ఆ పార్టీ కార్యకర్తల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన జొన్నలను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

- దేశానికి వెన్నుముక అయిన రైతుకు అన్యాయం చేయొద్దు

**సమయజ్యోతి న్యూస్ మే 23 బజార్ హత్నూర్**

అకాల వర్షాల కారణంగా కురిసిన వర్షాలకు నియోజకవర్గంలో అనేక మంది రైతులు జోన్నలు తడిసి ఇబ్బందులు పడుతున్న సందర్భంగా నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సందర్శించారు. ఈ సందర్భంగా జొన్నలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని తడిసిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తప్పకుండా కొనే విధంగా బీఆర్ఎస్ పార్టీ తరపున ఒత్తిడి తీసుకొస్తామని తాను సైతం దగ్గరుండి కొనేలా చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. వీరి వెంట మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, తుల శ్రీనివాస్, ప్రీతం రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ లు దేవేందర్ రెడ్డి, శిరీష్ రెడ్డి, కృష్ణ రెడ్డి, మాజీ సర్పంచి సురేందర్ యాదవ్, ప్రశాంత్ తో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డిఎస్పి సుదర్శన్ ను సన్మానించిన బాల్యమిత్రులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రానికి చెందిన ఎస్. సుదర్శన్ మహబూబ్ నగర్ జిల్లా డి. సి. ఆర్. బి డిఎస్పీగా గత ఏడాది మార్చి న మహబూబ్ నగర్ కు బదిలీ పై వచ్చారు.డి. సి. ఆర్.బి విభాగం లో విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా బాల్య మిత్రుడు ఎస్. ఎం. అయూబ్ ఖాన్ మాట్లాడుతూ సుదర్శన్ పట్టదలతో పనిచేసిన ఆదర్శ పోలీసు అధికారి మా మిత్రుడని అన్నారు. డిఎస్పీ బదిలీల్లో భాగంగా మంగళవారం సుదర్శన్ గోషమాలకు బదిలీ అయ్యారు.శుక్రవారం గోషామహల్ లో డిస్పిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. సుదర్శన్ ను బాల్యమిత్రులు ఎస్. ఎం. అయూబ్ ఖాన్, పేతురు, నర్సిములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.




# కలెక్టరేట్‌కు ప్రత్యేక బస్సు సర్వీసు

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మే 23.**

జిల్లా కలెక్టరేట్‌కు ప్రజలకు, అధికారులకు సౌకర్యంగా ఉండే విధంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసు ప్రారంభించింది. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ఈ సర్వీసు నడపనున్నట్టు అధికారులు తెలిపారు.కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, మహాలక్ష్మి గుడి పరిసర ప్రాంత పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఇతర ప్రజలకు ఈ సర్వీసు ఉపయుక్తంగా మారనుంది. ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.




# నిర్మల్ పట్టణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మే 23.**

నిర్మల్ పట్టణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి అంశాలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్లను సుందరీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజ్ వంటి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంకుల అభివృద్ధి, వీధి లైట్ల ఏర్పాటు, రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టంచేశారు.జూన్ 30లోపు గృహ, వాణిజ్య పన్నుల వసూలు వంద శాతాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వార్డులో పారిశుద్ధ్య, డ్రై డే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా దోమల నియంత్రణకు అవసరమైన ఫాగింగ్ మిషన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వీధి వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా మార్కెట్ ప్రాంతాల్లో తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్య కూడళ్ల వద్ద వ్యర్థాలను పారవేయకుండా డస్ట్‌బిన్లను ఏర్పాటు



చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం ఆయన తన ఛాంబర్లో అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా శాఖల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 330 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష కొనసాగుతుందని సూచించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని హితవు పలికారు. పరీక్ష ప్రారంభం అయిన మీదట ఆలస్యంగా వచ్చే వారిని లోనికి అనుమతించరని స్పష్టం చేశారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ జరపాలని, నియమ నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా



చూడాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా రవాణా అధికారి ఉమా మహేశ్వరరావు, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, తహసిల్దార్ బాలరాజు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు సహకరించాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు సంపూర్ణ పారిశుద్ధ కార్యక్రమానికి సహకరించాలని బాల్కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యానిర్వాహకులు రజనీకాంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన ఒకటో వార్డు ప్రజలతో మాట్లాడుతూ మురికి నీటితో పేరుకుపోయిన నీటిని తొలగించాలని, పరిసరాల పరిశుభ్రత తోపాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని కోరుతూ అవగాహనా కలిగించారు. ఆయన వెంట ఆశ వర్కర్లు మంజుల, పర్వీన్ బేగం, కారోబార్ రాజు, తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శుక్రవారం లబ్ధిదారులు భూమి పూజ చేశారు. సచివాలయ కార్యదర్శి రేణుకా దేవి, కరోబార్ గణేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చాట్ల నరేష్, కాంగ్రెస్ నాయకుడు చేని నగేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కడపలో జరుగుతున్న మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న టీడీపీ నేతలు

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక వార్షిక మహాసభలు మహానాడు కడపలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి పలువురు ముఖ్య నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కలిసి పనిచేస్తున్నారు.డెకరేషన్ కమిటీలో సభ్యుడైన పులపర్తి నాని ఎమ్మెల్యే, వేదిక అలంకరణ మరియు ఇతర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు కూడా సమన్వయ భాద్యతలు చేపట్టారు.తెలంగాణ నుండి వచ్చిన టీడీపీ నేతల బృందం కూడా మహానాడు ఏర్పాట్లలో చురుగ్గా పాల్గొంటోంది. ఈ బృందంలో ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గుళ్ళపల్లి ఆనంద్, మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రామచంద్రరావు, బోనగిరి పార్లమెంట్ కన్వీనర్ కృష్ణ చారి, హైదరాబాద్ జనరల్ సెక్రటరీ నల్లెల కిషోర్ బాబు తదితరులు ఉన్నారు.ఈ తెలంగాణ కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ నేతలతో కలిసి మేల్కొనిపోయిన సమన్వయంతో మహానాడు కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు కృషి చేస్తున్నారు. పార్టీ నేతల సమావేశాలు, వ్యూహాత్మక చర్చలు మరియు భవిష్యత్ కార్యాచరణకు ఇది వేదికగా నిలవనుంది.ఎప్పటికప్పుడు లక్షలాది కార్యకర్తలు మరియు నేతలు హాజరయ్యే మహానాడు, వచ్చే ఎన్నికల దృష్ట్యా టీడీపీ దిశా నిర్దేశానికి మార్గదర్శిగా నిలిచే అవకాశముంది.



# కేకే మహేందర్ రెడ్డి ఆలయాల్లో పూజలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామంలో శ్రీ వరాల మల్లికార్జున స్వామి, కేతలమ్మ, మేడలమ్మ దేవి, ఎల్లమ్మ జమదగ్ని తృతీయ కళ్యాణ మహొత్సవ వేడుకలు, బందనకల్ గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవాల కార్యక్రమంలో పాల్గొని పూజలు జరిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# చిన్న గల్లీలు... పెద్ద ప్రమాదాలు !

వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టలేం. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ పేలుళ్లు, ప్లాస్టిక్ సామాన్య గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం వారి తప్పిదమే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుప్పుడు అగ్నిమాపక సిబ్బంది వెళ్లడానికి కూడా వీలులేని ఇరుకు మెట్లను చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే ప్రమాదాలు సంభవిస్తున్నాయనడానికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినా, ఇందులో పొరపాట్లు కూడా ఇమిడి ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్థులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడు పడేలా ఎసిలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడం చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించు కోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండి రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేక పోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ్ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు. మనిషి దూరేంత సందులో మెట్లు కడుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నిరోధించలేకపోతున్నారు. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆడిట్‌లు నిర్వహించాలి. భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా చేయగలగాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పాతబస్తీలో జరిగిన ఈ ఘటనతో నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఇరుకైన భవనాల కోసం అసవరమైతే డెమో నిర్వహించాలి. నిరంరాయంగా ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు తనిఖీలు నిర్వహించడం కూడా అవసరమే. ఇది ఒక్క పాతబస్తీకే పరిమితం కారాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్నిప్రమాదాలపై ప్రజల్లో అవగాహనను పెంచాలి.

# ఆంగ్లేయులకు వణకు పుట్టించిన విప్లవ వీరుడు కర్తర్ సింగ్ సరభా

## - భగత్ సింగ్,రాజ్ గురు, సుక్ దేవ్ లకు ఆదర్శ మూర్తి

## కర్తర్ సింగ్ సరభా 129వ జయంతి సందర్భంగా.

ఆంగ్లేయులపై పోరు సాగించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అనేక మందికి హిరో. అలాంటి భగత్ సింగ్ ఆదర్శం ప్రదాత ఒకరునారు ఆ యోధుడు పేరు కర్తర్ సింగ్ సరభా.. భగత్ సింగ్ 23 వ ఏటా ఉరికంబం ఎక్కితే, కర్తర్ సింగ్ సరభా 19 ఏళ్ల కే ఉరితాడును ముద్దుడాడు. పట్టు బద్ద అందరిలోను బిటిష్ పాలిట అంత్యత భయంకరుడే కుర్రాడు అంటూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చిన విషయం.. కర్తర్ తెల్ల వారినెంత భయపెటాడో అర్థం చేసుకోవచ్చు.. 1896 మే 24 న లూథియానా సమీపంలోని సరభా గ్రామంలో జన్మించిన కర్తర్ సింగ్ సరభా చిన్న పుడు తండ్రి చనిపోవడంతో తాత దగ్గర పెరిగడు. చిన్న నాన్న ఇంట ఒడిశాలో 10 వ తరగతి వరకు పూర్తి చేశాడు. 1912 లో వున్నత చదువుల కోసం తాత ఆయన కాలిఫోర్నియా బర్క్ లో చేరాడు. బర్క్ లో నలంద క్లబ్ ఆయనను స్వతంత్ర భావాలను నాటింది. ఆయన సానిక మిల్లు కార్మికుల, పరిశ్రమలలో పనిచేశాడు. ఆ సమయంలో గద్దర్ విప్లవ పథలో స్వతంత్ర సాధన చేయగలమనే కొంత మంది మిత్రలతో పరిచయం ఏర్పడింది. లాలా హరి దళ్, సోహిన్ సింగ్,తో కలసి తుపాకీ కాల్పులు జరపడం, బాంబులు తయారు చేయడం, విమాన నడిపే నైపుణ్యం సాధించి, గద్దర్ ప్రతిక గుర్ముఖి ఎడిషన్ తీసుకువచ్చి బాధ్యత చేపట్టిన వ్యక్తి. బిటిన్ 1914 లో మొదటి ప్రపంచ యుద్ధంలో మునిగితెలుతున వేళ... తిరుగుబాటు సరైన సమయంగా భావించి కర్తర్ సింగ్ సరభా, విష్ను, గణేష్, తదితరులు కొలంబియా నుంచి కలకత్తా చేరుకొన్న వారు ఆ తరువాత ఆయనతో పాటు అనేక మంది అనుచరులతో మార్చి 02 న అరెస్టు చేసి లాహెూర్ జైలుకు తరలించరు. తొలి లాహెూర్ కుట్ర కేసు గా ప్రత్యక న్యాయ స్థానం ఏర్పాటు చేసి 61 మంది విచారణ జరిపి, ఆంగ్లేయు ప్రభుత్వం పై కుట్ర చేస్తున్నారని ఆరోపణలకు కర్తర్ తోసిపుచాడు. మాది కుట్ర కాదు... బ్రిటీష్ ప్రభుత్వం బహిరంగ సవాల్.. ప్రతి భారతీయడికి హక్కు లకోసం కన్నా భూమి రక్షణ కోసం తిరుగుబాటు చేసే హక్కు వుంటుంది. అది నేరం కాదు.. మా భాధ్యత.. ఈ ప్రయత్నం లో మేము విఫలం కావడం దురదృష్టకరమని. అంటూ కర్తర్ సింగ్ సరభా చేసిన వాదన అందరినీ కదిలించింది. 18 ఏళ్ల వయసులో కర్తర్ సింగ్ సరభా మాటలు విన్న బిటిష్ న్యాయమూర్తి ఆగ్రహంతో.. వాటిని వాపస్ తీసుకోవాలని కోరగా కాని కర్తర్ సింగ్ నిరాకరించడం. నా మాటలను ఎందుకు వెనక్కి తీసు కోవాలని??? ఈ జన్మ కాదు. మరిన్ని జన్మలు ఎత్తినా .. నా దేశం కోసం త్యాగం చేయడాని గౌరవంగా భావిస్తా.. అంటూ పునరుద్ఘాటన చేసాడు. 61 మంది తిరుగుబాటు దారులలో ఈ కుర్రాడు ఒక్కడే చాల డేంజర్ వున్నాడు అంటూ న్యాయమూర్తి ఉరిశిక్ష విధించడం. తన తాత జైలుకు వచ్చి నచ్చ చెప్పిలని చూసిన ఆయన మనసు మార్చుకోలేదు. ముసలి వాడినై రోగంతో మంచం అంతకు పోయి చనిపోవడం కంటే ఇలా దేశ కోసం మరణించడం మంచిది కదా.!! అంటూ తాతను ఎందరు ప్రశ్న వేసాడు . 1915 నవంబర్ 16 న కర్తర్ సింగ్ సరభా, పింగేల్మ్ లను లాహెూర్ సెంట్రల్ జైలులో ఉరి తీశారు. కర్తర్ సింగ్ సరభా వీరత్వం.. తర్వాత కాలంలో భగత్ సింగ్ ఆదర్శం ప్రదాత తీసుకొని చనిపోయెదాక భగత్ సింగ్ జేబులో వున్న ఫోటో కర్తర్ సింగ్ సరభా దే..!



సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా
9848445134

# ఇందిరమ్మ ఇండ్లు బిల్లుల చెల్లింపులకు ఎవరైనా డబ్బులు అడిగితే కలెక్టర్ కి ఫోన్ చేయాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్దిదారులు 30 రోజుల్లోగా ప్రారంభించి, వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహాల్లో జరుపుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. బుధవారం ఆయన, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి తో కలిసి, గంభీరావుపేట మండలంలో రెండో విడత క్రింద 507 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వుల ప్రతులను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం జరిగితే 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష, గోడలు నిర్మిస్తే లక్ష, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూ.లు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

**పైరవీలు అవసరం లేదు**

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవీ వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయవలసిందిగా స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని, నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ సెక్రెటరీ నుండి తాసిల్దార్ కు సమాచారం అందిస్తే వారే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తారని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోతే వారికి కూడా విడుదల ఎంపిక చేస్తామని తెలిపారు. 30 రోజుల్లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి హన్మంతు, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ విజయ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో రాజేందర్, తాసిల్దార్ మారుతి రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# ఐదేళ్ల జగన్ హయాంలో ఎన్నడూ లేని విధ్వంసం

- దీన్నిచక్కబెట్టేందుకు కనీసం పదేళ్లు పట్టేలా ఉంది
- ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేస్తూ వెళుతున్నాం
- 2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు
- బనకచర్ల ప్రాజెక్ట్‌కు రూ. 80 వేల కోట్లు ఖర్చు
- కేంద్రం అనుమతివ్వగానే పనులు ప్రారంభిస్తాం
- గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఎపిని మార్చబోతున్నాం
- అమరావతిని రాజధానిగా నోటిఫైచేయాలని కోరాం
- మీడియా సమావేశంలో చంద్రబాబు వెల్లడి

**న్యూఢిల్లీ,మే 23(సమయజ్యోతి):**

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముందెన్నడూ లేని విధంగా విధ్వంసం జరిగిందని ఆంధ్రప్రదశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ చేసిన విధ్వంసానికి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే పదేళ్లు పడుతుందని తెలిపారు. ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళు తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమకు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీలు అవుతున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రాష్ట్ర సమస్యలను ఆయన కేంద్ర మంత్రులకు వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం రాత్రి ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరంపై సీఆర్ పాటిల్‌తో చర్చించాం. 2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు చేస్తున్నాం. డయాఫ్రమ్ వాల్‌ను వైసీపీ ప్రభుత్వం నీళ్లలో కలిపేసింది. నాణ్యతలో రాజీపడకుండా పోలవరం నిర్మిస్తాం. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ అభ్యంతరం ఉండదు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు రూ. 80 వేల కోట్లు ఖర్చు అవుతుంది. బనకచర్ల ప్రాజెక్ట్ ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుంది. సముద్రంలోకి వెళ్లే నీళ్లనే బనకచర్లకు మళ్లిస్తాం' అని అన్నారు. అమరావతిని విభజన చట్టంలో పెట్టాలని కేంద్రాన్ని కోరినట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 గురించి నీతి ఆయోగ్‌లో ప్రస్తావిస్తామన్నారు. ఏపీలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరామన్నారు. సంపద సృష్టించాలంటే కొత్త విధానాలు తీసుకురావాలన్నారు. ఆర్థిక సాయం మాత్రమే కాదు.. అనుకూలమైన ప్రతిపాదనలు కూడా కావాలని అడిగినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి 10ఏళ్లు పూర్తయినందున అమరావతిని రాజధానిగా పునర్విభజన చట్టంలో పెట్టి నోటిఫై చేయాలని కేంద్రాన్ని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ.1.20లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి. దిల్లీకి వచ్చిన ప్రతిసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నా. సూర్యఘర్ కింద 35లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 10వేల కుటుంబాలకు విద్యుత్ ఇస్తాం. సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. మా ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీ ప్రకారం 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలి. రూ.28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీని కోరాం. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన రాజ్‌నాథ్‌సింగ్‌కు అభినందనలు తెలిపాను. జగ్గయ్యపేట-డోలకొండ క్లస్టర్‌లో 6వేల ఎకరాలు అందుబాటులో ఉంది. ఈ క్లస్టర్‌లో మిసైల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరాం. లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో మిలిటరీ అండ్ సివిల్ ఎయిర్ క్రాఫ్ట్, ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రం ఏర్పాటు- చేయాలని కోరాం.

## తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ జాతర.. వాల్ పోస్టర్ ను

### - ఆవిష్కరించిన కేటీఆర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సంబరాల పోస్టర్ ను బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్యే కేటీఆర్ చేతుల మీదుగా శనివారం యూనియన్ ప్రతినిధుల మధ్య ఆవిష్కరించారు. ఈనెల 31న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభకు జర్నలిస్టు సమాజం పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజె రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా కోరారు ఆయన మాట్లాడారు. 2001 మేనెలలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజెఎఫ్ విర్భవించిందనీ గుర్తు చేశారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిందన్నారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అధ్యక్షతన రజతోత్సవ సభను జలవిహార్ లో 'జర్నలిస్ట్ ల జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యలు హాజరవుతారని, ఈ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టు సోదరులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో టెంజు అధ్యక్షుడు ఇరుకుల్ల ప్రవీణ్, వేణు గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, సీనియర్ యూనియన్ నాయకులు గరదాస్ ప్రసాద్, ప్రవీణ్, నాగరాజు, వెంకటేష్, ముస్తాబాద్ ప్రెస్ లో ప్రతినిధులు బైరి బాలరాజు, సుంచు బాబు, కొల్లూరి శంకర్, కూర సంతోష్, రుద్రోజు శ్రీనివాస్ పాల్గొన్నారు..



## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### - కాంగ్రెస్ ఇంచార్జి సునీల్ కుమార్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.. రైతులెవరు ఆందోళన చెందవద్దని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామంలో తడిసిన వరి ధాన్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. అకాల వర్షాలు భారీగా కురవడం వల్ల రైతుల ధాన్యం తడిచిందని, దీనిపై రైతులు ఆందోళన చెందవద్దని, కలెక్టర్ తోపాటు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడడం జరిగిందని, రైతుల నుండి తడిచిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## సీఎం చేతుల మీదుగా.. కేంద్రీయ విద్యాలయం భవన ప్రారంభోత్స వం

### - బసవేశ్వర విగ్రహా ఆవిష్కరణ

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి, జహీరాబాద్ నియోజకవర్గంలోని మాచనూరులో కేంద్రియ విద్యాలయం భవనం ప్రారంభోత్సవం చేశారు. హుగెల్లి చౌరస్తలో బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర్ రాజానర్సింహా, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షేట్కార్, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# జొన్నలు కొనుగోలు చేయించే బాధ్యత నాది ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రభుత్వంతో మాట్లాడి జొన్నలు కొనుగోలు చేయించే బాధ్యత నాదని శుక్రవారం జైనథ్ మండలం మార్కెట్ యార్డ్ ను సందర్శించి రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆదివారం మార్కెట్ కి జొన్న పంటలు అమ్మడానికి వచ్చి ఐదారు రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి చాలా బాధాకరమన్నారు.ఈ విషయంలో జిల్లా అధికారులతో పాటు హైదరాబాద్ ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు.అవసరమైతే రాత్రి సైతం కొనుగోలు చేపట్టాలన్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో అకాల వర్షంతో తీసుకొచ్చిన జొన్నలు తడిసిపోవడంతో రైతులకు ఇబ్బందులవుతాయన్నారు.రైతులకు ఉన్నటువంటి ఇబ్బందులను దూరం చేయాల్సిన అవసరం ఉందన్నారు.మన ప్రాంతాల రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిర్ణయించిందన్నారు.అయితే కొంతమంది దళారులు పక్క రాష్ట్రం మహారాష్ట్ర నుండి జొన్నలు తెస్తున్నారని సమాచారం వచ్చిందన్నారు.వేల క్వింటాళ్ళ జొన్నలు మహారాష్ట్ర నుంచి వచ్చిన కారణంగా మన రైతులకు



అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు.మహారాష్ట్ర నుంచి జొన్నలు వస్తున్నాయని సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.రైతులంతా కూడా ఈ యొక్క కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్నాయని వీలైనంత త్వరగా జొన్నలు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ భరోసా కల్పించారు.ప్రభుత్వం కేటాయించిన డేట్ల ప్రకారం జొన్నలు మార్కెట్ కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు.మార్కెట్ యాడ్ వచ్చిన రైతులకు గత కొన్ని రోజులుగా పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే స్వయంగా రైతులకు భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రత్నాకర్ రెడ్డి,అశోక్ రెడ్డి,రాకేష్ రెడ్డి,సుభాష్,ప్రతాప్,రమేష్,ఆకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


# రష్యాకు చేరుకున్న భారత ఎంపిల బృందం

## కనిమొళి సారథ్యంలో ప్రత్యేక విమానంలో మాస్కో చేరిక

## మధ్యలో డ్రోన్ దాడులతో విమానానికి అంతరాయం

**న్యూఢిల్లీ,మే 23సమయజ్యోతి :**

భారతదేశ ఎంపిల బృందం వెళ్లుతున్న ప్రత్యేక విమానం మార్గమధ్యంలో డ్రోన్ దాడికి గురైంది. పహల్గాం ఉగ్రదాడి , ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో పాకిస్థాన్ నిజరూపాన్ని తెలియచేసేందుకు సంకల్పించింది. దేశంలోని పలు రాజకీయ పార్టీల ఎంపిలతో కూడిన బృందాలు వేర్వేరుగా బయలుదేరాయి. కాగా డిఎంకె నాయకురాలు, ఆ పార్టీ ఎంపి , కరుణానిధి కుమార్తె కనిమొళి నాయకత్వంలోని ఎంపిల బృందం వెళు ్లతున్న విమానానికి తృటిలో ముప్పు తప్పింది. ఈ ఘటన గురువారం అర్థరాత్రి దాటిన తరువాత జరిగిందని డిఎంకె ఎంపి సన్నిహిత వర్గాలు చెన్నైలో తెలిపాయి. డ్రోన్ దాడితో విమానం గాలిలో చాలా సేపు చక్కర్లు కొట్టింది. పైలట్ ఇతర సిబ్బంది అతికష్టం మీద దీనిని అదుపులోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలో ముప్పావు గంట ఆలస్యంతో విమానం మాస్కో అంతర్జాతీయ విమానా శ్రయంలో దిగింది. తమ ఎంపి ఇతరులు సురక్షితంగా కిందకు దిగారని పార్టీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. పాక్ ఉగ్రవాద ఊతం, దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజానికి తెలియచేసేందుకు ఖరారు చేసిన ఎంపిల బృందాల పర్యటనలో భాగంగా కనిమొళి టీం తొలి దశలో బయలుదేరింది. అయితే రష్యా గగనతలం రాత్రి ఎక్కువగా భీకర దాడులతో దద్దరిల్లింది ఉక్రెయిన్‌తో ఘర్షణల నేపథ్యంలోనే ఈ డ్రోన్ల మెరుపుదాడులు చాలా సేపటివరకూ జరిగాయి. ఈ దశలోనే రష్యా గగనతలం పైకి వచ్చిన ఎంపిల విమానం తాకిడికి గురైంది. అయితే ఈ



డ్రోన్లు పెద్దగా శక్తివంతం కాకపోవడంతో విమానానికి ఎటువంటి నష్టం వాటిల్లలేదు. సురక్షితంగా మాస్కోలోని డోమోడెవోవా విమానాశ్రయానికి చేరిన ఎంపిల బృందానికి రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. తరువాత వారిని సురక్షిత ప్రాంతంలోని ఓ తీసుకువెళ్లారు. ఈ బృందంలో ఎస్‌పి ఎంపి రాజీవ్ రాయ్, ఎన్‌సి ఎంపి మిమాన్ అల్తాఫ్ అహ్మద్, బిజెపి ఎంపి కెప్టెన్ బ్రిజేష్ చౌత, ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిత్తల్ , కొందరు రాయబారులు ఉన్నారు. పఃన రాత్రంతా గంటల తరబడి జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ల దాడితో రష్యా అధికారులు వెంటనే స్పందించారు. ఈ క్రమంలో పలు విమానాల రాకపోకలను నిలిపివేశారు. మొత్తం మీద 153 విమానాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి సమీక్షించుకుని తాము తాత్కాలిక విమాన యాన ఆంక్షలకు దిగినట్లు- అధికారులు తెలిపారు. పలు విమానాశ్రయాలను కొద్ది సేపు మూసివేశారు. మాస్కోకు రావల్సిన విమానాలను వేరే ప్రాంతాలకు తరలించారు. డ్రోన్ల దాడులు, విమానాల రాకపోకలపై ప్రభావం గురించి అధికార వర్గాలు పెద్దగా స్పందించారు. నిర్ధిష్ట కారణాలను తెలియచేయలేదు. భారత పార్లమెంటేరియన్లతో కూడిన బృందం తొలి విడత పర్యటనలో అపశృతి అధికార వర్గాలలో కలవరానికి దారితీసింది. దాడులలో విమానానికి ఎటువంటి ముప్పు తలెత్తకపోవడం పట్ల అంతా ఊపిరి పీల్చుకున్నారు. టర్కీ దౌత్యంతో ఉక్రెయిన్, రష్యా మధ్య ఇటీవలే జరిగిన శాంతి చర్చలలో ఎటువంటి సత్ఫలితం లేదనే విషయం ఇప్పుడు మాస్కో చుట్టు-పక్కల ఉక్రెయిన్ సాగించిన డ్రోన్ల దాడులతో తేటతెల్లం అయింది. ప్రత్యేకించి మాస్కోకు 400 కిలోమీటర్ల దూరంలోని ఎలెట్స్ పట్టణం భారీ సంఖ్యలో డ్రోన్ల దాడికి గురైందని ఆర్టీవిఐ న్యూస్ పోర్టల్ తెలిపింది. కనిమొళి సారథ్య బృందం రష్యాలోని పలువురు ఉన్నతాధికారులతో, రాయబారులతో , మేధోవర్గంతో మాట్లాడుతుంది.

# మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**సమయజ్యోతి రామన్నపేట మండలం మే 23**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై మల్లన్న స్వామి ఆశీస్సులు జనంపల్లి గ్రామం పై ఉండాలని,గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి సుఖసంతోషాలతో ఉండాలని మల్లన్న స్వామిని వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, పున్న వెంకటేశం, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, నాయకులు జడ సంతోష్, బండ రంగారెడ్డి, నక్క నరేందర్, నల్ల సైదులు, చొప్పరి నరసింహ, మెడబోయిన మహేష్, పోషబోయిన ఆనందు, కైరంకొండ గోవర్ధన్,పోషబోయిన కుమార్, మెడబోయిన వేణు, వంగాల సాయి, కుక్కు సాయి, మెడబోయిన నరేష్, ఎండి ఇసుప్, పోషబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ ఆలయంలో కేటీఆర్ పూజలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందనకల్ పెద్దమ్మ ఆలయ ఉత్సవాలను సందర్శించి పూజలు జరిపారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ తన్నీర్ బాపురావు, వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# ఉర్దూ జర్నలిస్ట్ కు ఆత్మీయ సత్కారం

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ కు చెందిన ప్రముఖ ఉర్దూ జర్నలిస్ట్ షాహిద్ అహ్మద్ తవక్కల్ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లో ఉత్తమ ఉర్దూ జర్నలిస్ట్ గా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ పట్టణంలో శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందన్,అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆయనను అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు. ఉర్దూ భాషాభివృద్ధికి షాహిద్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ముజాహిదీనన్,మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జహీర్ రంజానీ,ఎంఏ షకీల్,డేరా కృష్ణారెడ్డి,అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



# రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రానికి చెందిన 6 టీవీ సీనియర్ జర్నలిస్ట్ చిన్న కుర్మన్న కూతురు మమత, ధర్మయ్యల రిసెప్షన్ వేడుకల్లో బి. ఆర్. ఎస్. పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఎం.రవికుమార్ యాదవ్, ఆత్మకూరు మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, ఏం శ్రీధర్ గౌడ్, బి. ఆర్. ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్న చర్ల మాసన్న, మూలమల్ల షరీఫ్, ప్రవీణ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# వీర్నపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ వీర్నపల్లి మండలంలో రెండో విడత క్రింద 259 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు రైతు వేదికలో కేకే మహేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, వీర్నపల్లి మండలంలో రెండో విడత కింద 259 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి రామదాసు, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ రాములు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో అబ్దుల్ వాజిద్, తాసిల్దార్ మక్తర్ పాషా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు రక్షణ కవచం పి ఆర్ టీ యు సంఘం

## - పింగిలి శ్రీపాల్ రెడ్డి శాసన మండలి సభ్యులు

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**

భూపాల్ పల్లి జిల్లా లోని కాటారం మండలంలోని దామెర కుంట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల మరణించిన గౌడ సంతోష్ పిఆర్టియు టీఎస్ క్రియాశీల సభ్యునికి వారి గృహంలో ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఒక లక్ష 70 వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు . ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి యు లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి సంఘం రక్షణ కవచంగా ఉంటుందని , అలాగే సంతోష్ కుటుంబానికి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు ఉద్యోగ కల్పన ఇప్పించే బాధ్యత తనదేనని , రాబోయే కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత చికిత్స అందించే హెల్త్ పాలసీని రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ ,ఉపాధ్యాయులకు కాంట్రాక్టు సిబ్బందికి అందరికీ వర్తింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి ఉత్తర్వులు ఇప్పిస్తానని పేర్కొన్నారు గత ప్రభుత్వ హయాంలో సిపిఎస్ ఉద్యోగులకు డెత్ గ్రాట్యూయిటీ మరియు ఫ్యామిలీ పెన్షన్ తమ సంఘం ఇప్పిచ్చిందని , రాబోయే కాలంలో ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించేలా ప్రభుత్వాన్నీ ఒప్పిస్తానని తెలియజేశారు . గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం కారుణ్య నియామకం ఉద్యోగి మరణించిన నెలలోపు వారి కుటుంబ సభ్యులకు వచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగూరి సుభాకర్ రెడ్డి , కుసునపు కిరణ్ కుమార్ హనుమకొండ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి , కాటారం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆంగోత్ రవీందర్ ,అనపర్తి తిరుపతి భూపాలపల్లి మండల అధ్యక్షులు కొండ పర్తి హరిప్రసాద్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాబురావు పాల్గొన్నారు



# బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మే 23,**

జిల్లాలో బాల్యవివాహాలకు పూర్తి స్థాయిలో నియంత్రించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలన, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, మాదక ద్రవ్యాల నిర్మూలన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, ఇసుక అక్రమ రవాణా, మున్సిపల్ అంశాలు, రహదారి భద్రత, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గత రెండు సంవత్సరాలలో జిల్లాలో 29 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు జరుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించినవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ గ్రామాలను సందర్శిస్తూ మళ్ళీ వివాహం జరపకుండా చూడాలన్నారు. సంబంధిత బాలబాలికలకు మెరుగైన విద్యను అందించాలన్నారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రాలను తనిఖీలు చేస్తూ, కేంద్రాలలో పనిచేస్తున్న వారి అర్హత పత్రాలను వైద్య శాఖ అధికారులు సరిచూడాలన్నారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్ఎంపి లు ప్రథమ చికిత్స తప్ప, ఏ ఇతర చికిత్సలను చేయకుండా నియంత్రించాలని ఆదేశించారు. నిర్మల్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, నాటు సారా ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను గుర్తించి, కేసులు నమోదు చేయాలన్నారు. విద్యా సంస్థల 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్ అమ్మకాలను నిషేధించాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాల్లో సూచికల బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి ప్రమాదాలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కేసుల విచారణ వేగవంతంగా ఉండాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. నకిలీ వ్యవసాయ విత్తనాల అమ్మకానికి అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఎరువులు, విత్తనాల దుకాణాలు తనిఖీలు చేయాలనీ అన్నారు. విత్తనాల నాణ్యతపై అనుమానాలు ఉంటే నాణ్యతా పరీక్షలకు పంపాలని, నిషేధించిన విత్తనాలు, పురుగుల మందుల వాడకంపై నిషేధం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయించిన దుకాణదారులు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. అక్రమంగా ఇసుక త్రవ్వకాలు చేపట్టినా, నిల్వ ఉంచిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. గృహ, ఇతర నిర్మాణాల అవసరాలకు రుసుములు చెల్లించి, రసీదులు పొందిన వారికి మాత్రమే ఇసుకను సరఫరా చేయాలన్నారు. అనంతరం ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిరోధించడానికి సంక్షేమ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తామని తెలిపారు. గంజా, నిషేదిత మత్తుపదార్థాలు వినియోగించిన, రవాణా చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం గంజా, నిషేదిత మత్తుపదార్థాల నిషేధంపై అధికారులతో కలిసి పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీసు, అబ్కారీ, ఆర్ అండ్ బి, మున్సిపల్, రెవెన్యూ, వ్యవసాయ, విద్యా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండుగ జరుపుకోవాలి.

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు బక్రీద్ పండుగ,రోడ్ సేఫ్టీ,డ్రగ్స్ పై జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ముస్లిం మతపెద్దలు,మున్సిపల్,పంచాయతీ,పోలీసు అధికారులతో శుక్రవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. వచ్చే నెల 7వ తేదీన జరుపుకోనున్న బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని,మసీదు,ప్రతి ఈద్గా దగ్గర పారిశుధ్య చర్యలు తీసుకోవాలని,నీటి సదుపాయాన్ని కల్పించాలని,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. వెటర్నరీ అధికారులు ధ్రువీకరించిన జంతువులను మాత్రమే వినియోగించాలని,వాహనాల్లో తరలించే జంతువులకు అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వెస్టేజ్ ట్రాక్టర్ లో వేసినపుడు దానిపై కవర్ వేసి ఉంచాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. 8 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని,ఏమైనా సందేహాలు ఉంటే,ఎలాంటి సమాచారం అయినా 100 కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలనీ అన్నారు. అనంతరం సుప్రీంకోర్టు రోడ్డు భద్రతా కమిటీ ( ఎస్ సి సి ఓ ఆర్ ఎస్ ) ఆదేశాలు - 1988 మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 215 ప్రకారం రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతాలలోని ప్రతి జిల్లాకు జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్యులకు సంబంధించి సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, నిర్దేశిత వేగ పరిమితులలో డ్రైవ్ చేయండని,సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించడం లాంటి భద్రతా చర్యలు పాటించాలని ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి వాటిని తొలగించడం లేదా తగ్గించడం చేయాలని,రోడ్డు ప్రమాదాలను నివారించడానికి తీసుకోవలసిన చర్యలు డ్రైవర్ కు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వాహనాల కండిషన్ ప్రతి సంవత్సరం పరిశీలించడం జరుగుతుందని ఫిట్నెస్ ముందు అన్ని బ్రేకులు క్లచ్లు పరిశీలించి రెన్యువల్ చేస్తామన్నారు. ట్రావెల్స్ వాహనాలలో లోడు ఎక్కువగా ఉండకూడదని,డీసీఎం వ్యాన్ లో ట్రావెల్ చేయవద్దని,ప్రమాదాలు జరుగుతాయని,పెళ్లిలకు శుభకార్యాలకు డిసిఎం వ్యాన్లు,ఆర్టీసీ బస్సులు ఇకపై డ్రాప్స్ పద్ధతిలో పంపించడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సులు సేఫ్టీ ఉంటుందని ఆర్టిసి బస్సులను వినియోగించుకోవాలని ఆర్టీసీ డీఎం కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ శివపల్లి, ఎన్ హెచ్ ఎ ఐ రావు,సబ్ కలెక్టర్ యువరాజ్,డీఎస్పీ జీవన్ రెడ్డి,ఆర్డీఓ వినోద్ కుమార్,సంభందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బంగ్లాదేశ్‌లో మరోమారు అనిశ్చితి

## సైన్యాధ్యక్షుడు వకారుజ్జమాన్‌తో విభేదలు తీవ్రం

## రాజీనామాకు సిద్దపడ్డ తాత్కాలిక అధ్యక్షుడు మహ్మద్ యూనస్

**ఢాకా,మే 23(సమయజ్యోతి):**

బంగ్లాదేశ్మరోమారు సంక్షోభం అంచుకు చేరింది. అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఇంకెంతో కాలం మనజాలదని పరిస్థితులు రుజువు చేస్తున్నారు. దీనికితోడు సైన్యంతో పొసగక బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మమద్ యూనస్ తన పదవికి రాజీనామా చేస్తారనే చర్చ సాగుతోంది. దేశంలో తాజాగా రాజకీయ అస్థిర పరిస్థితులు నెలకున్నాయి. అలాంటి వేళ.. ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం రావడంతో విఫలమవ్వడం వల్లే ఆయన ఈ నిర్ణయానికి వచ్చి ఉండవచ్చని స్థానిక మీడియా తన కథనంలో వెల్లడించింది. ఈ అంశంపై నేషనల్ సిటిజన్ పార్టీ నాయకుడు నిద్ ఇస్లాం స్పందించారు. గురువారం ఉదయం నుంచి మహ్మమద్ యూనస్ రాజీనామా చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయనతో కలిసి మాట్లాడినట్లు చెప్పారు. రాజీనామా అంశంపై ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొనసాగేలేనని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు. గత రెండు రోజులుగా యూనస్ ప్రభుత్వం పలు సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. వాటిలో ఏకీకృత మిలటరీ దళాలు అంశం ఒకటి అని వివరించారు. గతేడాది దేశంలో విద్యార్థుల తిరుగుబాటులో ఇవి కీలక భూమిక పోషించాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే దేశ భద్రత దృష్ట్యా కొనసాగాలని తాను కోరానని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు తాత్కాలిక ప్రభుత్వ అధినేత యూనస్, ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో మొదట్లో వీరిద్దరు మిత్రులుగానే ఉన్నారు. కానీ ఎన్నికల నిర్వహణ, సైనిక జోక్యం, యూనస్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాల కారణంగా ఇద్దరి మధ్య బాగా దూరం పెరిగినట్లు తెలుస్తోంది. గతేడాది ఆగస్టులో విద్యార్థి నిరసనల కారణంగా ప్రధాని పదవికి రాజీనామా చేసి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. అనంతరం జరిగిన చర్చల్లో రిజర్వేషన్లలో సంస్కరణలు చేపడతామని.. అలాగే త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామన్న హామీ ఇవ్వడం ద్వారా మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. దీంతో యూనస్‌కు ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మద్దతు సైతం తెలిపారు. కానీ బాధ్యతలు చేపట్టిన తర్వాత యూనస్.. గతంలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టడంతో వీరి మధ్య దూరం పెరిగినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇస్లామిస్ట్ నాయకులతోపాటు, బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటు దారులను జైలు నుంచి విడుదల చేయడంలో యూనస్ కీలకంగా వ్యవహరించారు. ఈ అంశం



ఆర్మీ చీఫ్‌ను తీవ్ర కలవరపాటుకు గురి చేసిందని తెలుస్తోంది. దీంతో యూనస్‌తో ఆయన అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని సమాచారం. గతేడాది బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లు సంస్కరించాలంటూ దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళనకు పిలుపు నిచ్చారు. ఈ ఆందోళనకు ప్రజలు సైతం మద్దతు తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభమైనాయి. ఆ క్రమంలో అధికార పార్టీ వర్గాలకు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణల్లో దాదాపు వంద మంది పౌరులతోపాటు పలువురు పోలీసులు సైతం మరణించారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఆ కొద్ది రోజులకే మళ్లీ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా డిమాండ్ చేస్తూ.. ఆందోళనలు మొదలయ్యాయి. ఇవి ఉద్రిక్తంగా మారడంతో.. ప్రధాన మంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. అనంతరం సైనిక రక్షణతో ఆమె భారత్‌కు చేరుకున్నారు. నాటి నుంచి ఆమె భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే.

# మరోమారు నోరు పారేసుకున్న పాక్ సైన్యం

## ఉగ్రవాదుల తరహాలో భారత్‌కు హెచ్చరికలు

## సింధూ నీటిని ఆపేస్తే..మీా ఊపిరి నిలిపేస్తామంటూ ప్రేలాపనలు

## పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తాజా వ్యాఖ్యలు

**ఇస్లామాబాద్,మే 23(సమయజ్యోతి):**

భారత్‌ను ఉగ్రవాదులు ఎలా రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారో.. అదే తరహాలో పాక్ మిలటరీ అధికారులు సైతం వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉగ్రవాదుల భాషనే అక్కడి సైనికాధికారులు ఉపయోగిస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి అదే రీతిలో వ్యవహరించారు. భారత్‌పై ఆగ్రహాన్ని ఆయన తన మాటల్లో వ్యక్తపరిచారు. గురువారం పాకిస్థాన్‌లోని ఒక యూనివర్సిటీలో అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రసంగిస్తూ.. మీారు మా నీటిని నిలిపి వేస్తే.. మేము మీా ఊపిరిని ఆపేస్తామంటూ భారత్‌కు వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు దాదాపుగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలను పోలి ఉన్నాయి. పాక్ మిలటరీ ప్రతినిధి చేసిన ఈ వ్యాఖ్యలు భారత్‌ను బెదిరించినట్లుగా ఉందనే ఓ చర్చ సైతం సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ఒకటి. ఈ నిర్ణయం తీసుకున్న అనంతరం ఇదే రీతిలో దాదాపుగా ఇదే తరహాలో లష్కరే తోయిబా చీఫ్ స్పందించిన విషయం విదితమే. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకే పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని న్యూఢిల్లీ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తాజాగా పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి మాట్లాడుతూ భారత్‌పై ప్రేలాపనలు పేలారు. పాక్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అహ్మద్ షరీఫ్ ప్రసంగిస్తూ..'భారత్ మాకు వచ్చే నీటిని అడ్డుకుంటే అక్కడి ప్రజల ఊపిరి ఆపేస్తాం. సింధూ నదిలో జలాలకు బదులుగా వారి రక్తం పారుతుంది' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలను అఫ్ఘాన్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియం సోలైమాంఖిల్ తీవ్రంగా ఖండించారు. దేశానికి చెందిన ఓ సైనికాధికారి ఇలా మాట్లాడటం సరైన చర్య కాదని అన్నారు. లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ సింధూ నది గురించి మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అన్నారు. 'కశ్మీర్‌లో డ్యాం నిర్మించడం ద్వారా పాక్‌కు నీళ్లు ఆపేస్తామని మీారంటున్నారు. పాక్‌ను నాశనం చేయాలని, చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా ప్రణాళికలను విఫలం చేయాలని కోరుకుంటున్నారు. కానీ మీారు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుంది' అని అతడు అన్నాడని గుర్తు చేశారు. పాక్ అధికారులు అక్కడి ఉగ్రవాదుల స్క్రిప్ట్‌ను చదువుతున్నట్లు ఉందని పేర్కొన్నారు. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూఢిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది.



దీంతో పాక్ నేతలు భారత్‌పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టొ, పాక్ రక్షణ మంత్రి సైతం ఇటీవల ఈ విషయంలో భారత్‌పై నోరు పారేసుకున్నారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. గతంలో లష్కరే తయ్యిబా ఉగ్రవాది సైతం ఇవే వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్.. ఈ ఘటన వెనుక ఉందనేందుకు కీలక సాక్ష్యాధారాలను భారత్ సంపాదించింది. దీంతో ఆ మరునాడే సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అంతేకాదు.. నీరు, రక్తం ఒకేసారి ప్రవహించవంటూ భారత్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయంపై లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ తన అక్కసును వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో అతను సైతం ఇవే వ్యాఖ్యలు చేశారు. కాగా, 2008లో ముంబై ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా హాఫీజ్ వ్యవహరించడమే కాకుండా.. భారత్, అమెరికాలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడంలో సిద్ధహస్తుడన్న సంగతి అందరికీ తెలిసిందే.

# పిల్లాడిని అడ్డు తొలగించుకునే కుట్ర

## బావిలో పడేసి చంపేసిన తల్లి రాక్షసి

**సిద్దిపేట,మే 23(సమయజ్యోతి):**

అమ్మ ప్రేమను పంచాల్సన ఓ తల్లి కన్న బిడ్డను హత్య చేసిన ఘటన కలకలం రేపింది. 80 రోజుల పసికందును బావిలో పడేసి చంపేసింది. ఈ ఘటన దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. మృతదేహాన్ని పోలీసులు గురువారం వెలికి తీశారు. గుర్తు తెలియని వ్యక్తులు తన కొడుకును అపహరించారని ఆ తల్లి కథ అల్లింది. పోలీసులను సైతం తప్పుదోవ పట్టించింది. చివరికి పోలీసుల ఎదుట తానే హత్య చేసినట్లు- ఒప్పుకుంది. దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ వివరాల ప్రకారం.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రామగళ్ళ శ్రీమాన్, నంగునూరు మండలం నర్మెట్టకు చెందిన కవితకు మూడేళ్ల కిందట ప్రేమ వివాహం జరిగింది. వీరు పుల్లూరులోనే నివాసం ఉంటున్నారు. శ్రీమాన్ ఇటీవల రెండు చోరీ కేసుల్లో జైలుకు వెళ్లి రావడంతో గ్రామంలో పరువు పోయిందని, అతని అమ్మమ్మ ఊరైన అప్పనపల్లిలో గత రెండు నెలల నుంచి ఉంటున్నారు. ఎంతో ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త వేధింపులకు గురి చేస్తుండటంతో కవిత భర్తతో విడిపోవడానికి సిద్ధపడింది. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న పసికందును బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తీసుకెళ్లి గ్రామశివారులో ఉన్న పాడుబడిన వ్యవసాయ బావిలో విసిరేసి వెళ్లిపోయింది. తన దగ్గర నుంచి ఇద్దరు ముసుగు వేసుకొని వచ్చిన దుండగులు బాబును ఎత్తుకెళ్లారని చెప్పి, అందరిని తప్పుదోవ పట్టిస్తూ కిడ్నాప్ జరిగినట్టుగా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. చివరికి తల్లే హత్య చేసినట్లు- గుర్తించారు.

# నేనూ ఈడి బాదతుడినే

## శివసేన ఎంపి సంజయ్ రౌత్

**ముంబయి,మే 23(సమయజ్యోతి):**

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడి బాధితుల్లో తానూ ఉన్నానని శివసేన ఎంపి సంజయ్ రౌత్ అన్నారు. బిజెపి మరియు ప్రధాని మోడీల ఆయుధమని రౌత్ వ్యాఖ్యానించారు. తన నివాసంపై కూడా ఈడి దాడులు నిర్వహించిందని, తాను ఈడి బాధితుడినని అన్నారు. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రాష్ట్ర మార్కెటింగ్ కార్పోరేషన్ (టిఎఎస్ఎంఎసి)పై మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడి దర్యాప్తును సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కేంద్ర ఏజన్సీ అన్ని పరిధులను దాటుతోందని, సమాఖ్య నిర్మాణాన్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై శుక్రవారం సంజరురౌత్ మీడియాతో మాట్లాడారు. 'సుప్రీం పేర్కొన్నట్లు ఈడి అన్ని హద్దులను దాటుతోంది. నేను కూడా ఈడి బాధితుడినే. నాలాంటి వారు చాలామంది ఉన్నారు. ఈడి అనేది బిజెపి, ప్రధాని, అమిత్‌షాల ఆయుధం. ఈడి ఉన్నంత కాలం మోడీ-షాల ద్వయం, బిజెపి ఉంటాయి' అని అన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్‌ని రాహుల్ గాంధీ ప్రశ్నించడంపై కూడా సంజయ్ రౌత్ స్పందించారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలో తప్పు లేదని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. రాహుల్ మాత్రమే కాదు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు తెలుసుకోవాల్సి ఉందని అన్నారు.



# లిక్కర్ స్కామ్‌లో జగన్‌పై నిందలు

## లేనిపోని ఆరోపణలతో అబద్దాలు

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సాకే శైలజానాథ్

**అమరావతి,మే 23(సమయజ్యోతి):**

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైఎస్ జగన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ మండిపడ్డారు.. సీఎం చంద్రబాబు అధికార దుర్విని యోగం చేస్తున్నారని విమర్శించిన ఆయన.. జగన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం అక్రమాలపై ఆధారాలు చూపాలని వైఎస్ జగన్ సవాల్ చేశారు.. దీనిపై ఏమీా సమాధానం చెప్పలేక టీడీపీ నేతలు చేతులు ఎత్తేశారని సెటైర్లు వేశారు.. నిజంగా డేటా డిలిట్ చేస్తే దాని వెనుక మొత్తం డిపార్ట్‌మెంట్ ఉన్నట్టే కదా..? అని ప్రశ్నించారు. ఆధారాల్లేవని ఒకవైపు చెప్తూనే మరోవైపు బ్యాక్ఎండ్ లో ఉన్నాయని రాశారు. అంటే బ్యాక్ఎండ్‌లో మీాకు కావాల్సినట్టు ఆధారాలు తయారు చేస్తున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. మద్యం కేసులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి ఒక్కొక్కరు ఒక్కో రీతిలో ఆరోపణలు చేశారని శైలజానాథ్ ఫైర్ అయ్యారు.. నిజంగా అక్రమాలు జరిగి ఉంటే బేవరేజ్ కార్పోరేషన్ అధికారులందరి మీాదా ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. డిస్టలరీల మీాద కూడా కేసులు పెట్టి ఎందుకు విచారణ చేయలేదు..? అని నిలదీశారు. ఆధారాలు లేకుండా కట్టుకథలు చెప్పటం మానాలని సూచించారు. ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు జనాన్ని మోసం చేసినందునే వచ్చే నెల 4వ తేదీన వెన్నుపోటు- దినాన్ని నిర్వహిస్తున్నాం అని ప్రకటించారు. నిన్నటి ప్రెస్‌మీట్ లో జగన్ వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# మునిగిపోతున్న నావ..వైకాపా

## ఢిల్లీ కన్నా ఎపి లిక్కర్ స్కామ్ పెద్దతి

## మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు

**భీమవరం,మే 23(సమయజ్యోతి):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ.. వచ్చే ఎన్నికలలో ఆ పార్టీకి ఆరు సీట్లు- కూడా రావన్న భయం వైసీపీ నేతలకు పట్టుకుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు కంటే ఏపీ లిక్కర్స్ స్కాం కేసు చాలా పెద్దదని ఆరోపించారు.. మభ్యపెట్టడం మాయ చేయడం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నైజమని దుయ్యబట్టారు.. రైతులు, వ్యవసాయం గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదని మండిపడ్డారు. ఇరిగేషన్ వ్యవస్థ ను భ్రష్టు పట్టించిన చరిత్ర వైసీపీదే అన్నారు.. త్వరలో గోదావరి జిల్లాలో ఇరిగేషన్ వ్యవస్థను ఆధునికరిస్తామని వెల్లడించారు.. రాడార్ తో సర్వే చేసి డీపీఆర్ రిపోర్టులు సిద్ధం చేస్తున్నాం.. కూటమి ప్రభుత్వం రైతుల పక్ష పాత ప్రభుత్వం ధాన్యం కొని 48 గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం అన్నారు.. నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో డ్రైన్ తవ్వక పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వెల్లడిస్తూ.. గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు..

# చిప్స్ దొంగతనం పేరుతో బాలుడికి చివాట్లు

## తట్టుకోలేక ఆత్మహత్యచేసుకున్న బాలుడు

**కోల్‌కతా,మే 23(సమయజ్యోతి):**

చేయని దొంగతనానికి తనను తిట్టడమే గాకుండా, చెంప వాయించడంతో తట్టుకోలేని పన్నెండేళ్ల బాలుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద సంఘటన కోల్‌కతా లోని పశ్చిమ మేదినీపుర్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బజార్ ప్రాంతానికి చెందిన కృష్ణేందు దాస్ (12) చిప్స్ కొనుక్కోడానికి అదే ప్రాంతం లోని శుభాంకర్ దీక్షిత్ అనే వ్యక్తి దుకాణానికి వెళ్లాడు. ఆ సమయంలో దుకాణదారుడు లేకపోవడంతో అక్కడే ఉన్న ఓ ప్యాకెట్ తీసుకుని వచ్చాడు. బాలుడు చిప్స్ పాకెట్ పట్టుకొని వెళ్తుండడం గమనించిన దుకాణదారుడు బాలుడి వెంటపడి పట్టుకున్నాడు. అందరి ముందు చెంపదెబ్బ కొట్టి దుకాణం నుంచి చిప్స్ దొంగిలించాడని అందరికీ చూపిస్తూ రోడ్డు పైనే బాలుడితో గుంజీలు తీయించాడు. తాను మళ్లీ డబ్బులు ఇద్దామని అనుకొనే పాకెట్ తీసుకున్నానని చెప్పినప్పటికీ వినకుండా బాలుడి తల్లిని కూడా రోడ్డు పైకి పిలిపించి జరిగిన విషయం చెప్పాడు. దీంతో కోపంతో ఆమె కూడా బాలుడిని చెంపదెబ్బ కొట్టింది. తల్లితోపాటు- ఇంటికి తిరిగొచ్చిన బాలుడు మరో గది లోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. ఎన్నిసార్లు పిలిచినా బాలుడు తలుపు తీయక పోవడంతో అతడి తల్లి, పక్కింటి వారి సహాయంతో తలుపు పగులగొట్టి చూడగా, అప్పటికే అతడు స్పృహ తప్పి పడి ఉన్నాడని, నోటి నుంచి నురగ కారుతుండడంతో ఆస్పత్రికి తరలించారని పోలీసులు పేర్కొన్నారు. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. బాలుడి రూమ్‌లో సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు పేర్కొన్నారు. తాను షాప్‌లో దొంగతనం చేయలేదని, షాప్ అంకుల్ లేకపోవడంతో తిరిగి వస్తుండగా, రోడ్డు పక్కన పడున్న లేస్ పాక్‌ట్ కనిపించిందని రాశాడు. తనకు కుర్‌కురే అంటే చాలా ఇష్టం కాబట్టి అది తీసుకున్నానని, దుకాణదారుడు దానిని తన షాప్ లోని పాకెట్ అనుకున్నాడని లెటర్‌లో పేర్కొన్నాడు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని దుకాణదారుడు పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

# కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా

## కాంగ్రెస్ వదిలిన బాణం అంటూ బండి సెటైర్స్

## కవిత లేఖ డ్రామా వెనక రేవంత్ : రఘునందన రావు





**హైదరాబాద్,మే 23(సమయజ్యోతి):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు స్పందించారు. తాజాగా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ- ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు.అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు- అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు. కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు- కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడు తున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# కోటాలోనే ఎందుకీ ఆత్మహత్యలు

## ప్రభుత్వం వీటిని ఎందుకు పట్టించుకోవడం లేదు

## వరుస ఆత్మహత్యలపై నిలదీసిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,మే 23(సమయజ్యోతి):**

రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇలాంటివి ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ- ఖరగ్‌పూర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది.ఐఐటీ- ఖరగ్‌పూర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పూర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. కోటాలో నీట్ కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది.



దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు- చేశామని చెప్పారు.

# 8లక్షల లంచం డిమాండ్

## టౌన్‌ప్లానర్ విఠల్ రావు పట్టివేత

**హైదరాబాద్,మే 23(సమయజ్యోతి):**

జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహించారు. బిల్డింగ్ అనుమతికి లంచం తీసుకుంటూ అసిస్టెంట్ టౌన్ ప్లానర్ విట్టాల్ రావు పట్టుబడ్డారు. విటల్ రావును ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. విటల్ రావుకు సంబంధించిన మూడు చోట్ల దాడులు కొనసాగు తున్నాయి. రెండు బిల్డింగ్లకు ఎన్వోసీ ఇవ్వడానికి ఎనిమిది లక్షల డిమాండ్ చేసినట్లు- అధికారులు గుర్తించారు.. నాలుగు లక్షలు తీసుకొని మరో నాలుగు లక్షలు డిమాండ్ చేయడంతో వెంకట్ అనే వ్యక్తి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. కాగా.. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు తీసుకునే వారిపై ఏసీబీ కఠిన చర్యలు తీసుకుంటుంది. బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే వారిపై నిఘా పెట్టి ఆధారాలతో సహా వారిని అరెస్ట్ చేస్తుంది. ఎవరైనా అధికారులు లంచం తీసుకునేటప్పుడు దొరికితే అంతే సంగతులు. వారికి సంబంధించిన డేటా మొత్తం తీసి వారి ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. లంచాలు తీసుకున్న అధికారి ఆదాయం ఎం? ఆదాయానికి మించి ఎన్ని ఆస్తులు ఉన్నాయని తెలుసుకొని కేసు నమోదు చేస్తున్నారు. తాజాగా అసిస్టెంట్ టౌన్ ఎ÷-లానర్ విట్టాల్ రావు ఆస్తులు ఎక్కడ ఉంటే అక్కడ ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. త్వరలో పూర్తి వివరాలు తెలియనున్నాయి.

# కడప జిల్లాలో దారుణ ఘటన

## నాలుగేళ్ల బాలికపై అత్యాచారం..హత్య

**కడప,మే 23(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణం వెలుగు చూసింది.. కడప జిల్లాలో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి.. ఆపై హత్య చేశాడో కామాంధుడు. చిన్నారిని అత్యాచారం చేసి.. హత్య చేసి.. ఆ తర్వాత కంపచెట్లలో పడేసి వెళ్లిపోయాడా దుండగుడు. శుక్రవారం నాడు నాలుగేళ్ల చిన్నారిని రేప్ చేసి.. చంపి ముళ్లపొదల్లో వేసిన దారుణ ఘటన మైలవరంలోని కంబాలదిన్నె గ్రామంలో చోటు చేసుకుంది. జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామానికి చెందిన ఓ వివాహ కార్యక్రమానికి వచ్చిన ఓ యువకుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు- స్థానికులు తెలిపారు.

# భారతీయ కళలకు అంతర్జాతీయ గుర్తింపు

## నీతా ముఖేష్ అంబానీ

## కల్చరల్ సెంటర్

## ఆధ్వర్యంలో ప్రదర్శనలు

**ముంబై,మే 23(సమయజ్యోతి):**

న్యూయార్క్ నగరంలో 'నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఇండియా వీకెండ్' కార్యక్రమాన్ని జరపనున్నట్లు రిలయన్స్ అధినేత ఆర్యనీతా అంబానీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 12 నుంచి 14 వరకూ నిర్వహించనున్నారు. భారతీయ కళలను పరిక్షించడానికి రిలయన్స్ సంస్థ అధ్యక్షుడు ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ను 2023 మార్చి 31న ఏర్పాటు చేశారు. తాజాగా ఈ సంస్థ కీలక ప్రకటన చేసింది. లింకన్ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో సంగీతం, థియేటర్, ఫ్యాషన్, వంటకాలతో వివిధ భారతీయ కళారూపాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు. ఈ ఇండియా వీకెండ్ మొదటి ఎడిషన్‌తో అంతర్జాతీయంగా ఓ మైలురాయి అరంగేట్రం చేయనుంది. మూడు రోజుల ఈ వేడుకలో 'ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్ : సివిలైజేషన్ టు- నేషన్' ముఖ్యమైనది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద థియేట్రికల్ ప్రొడక్షన్. ఇందులో దాదాపు 100 మందికి పైగా కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారు. వీరిలో టోనీ, ఎమ్మీ అవార్డులు అందుకున్న వాళ్లు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమం గురించి నీతా అంబానీ మాట్లాడుతూ.. భారతదేశపు అత్యుత్తమ కళలను ప్రపంచానికి ప్రదర్శించడమే ఎన్ఎంఎసిసి ప్రధాన లక్ష్యమని అన్నారు. న్యూయార్క్‌లో జరిగే ఈ మూడు రోజుల వేడుక తమ ప్రయాణంలో మొదటి అడుగు అవుతుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక లింకన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరగడం.. అందులో మన గొప్ప సంస్కృతిని పంచుకోవడానికి ఉత్సాహంగా ఉందని అన్నారు.

# రూ.200 కోట్లు విలువ చేసే స్థలం కబ్జా

## జూబ్లీహిల్స్‌లో కూల్చేసి స్వాధీనం చేసుకున్న హైడ్రా

**హైదరాబాద్,మే 23(సమయజ్యోతి):**

జూబ్లీహిల్స్‌లో దాదాపు రూ.200 కోట్లు విలువ చేసే రెండెకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాచేయడమే గాకుండా తనదే స్థలం అంటూ సుప్రీం దాకా వెళ్లగా కోర్టు దానిని తిరస్కరించింది.దీంతో హైడ్రా రంగప్రవేశం చేసి స్థలంలో ఉన్న కట్టడాలను కూల్చేసి దానిని కాపాడింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మగుడి సమీపంలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది శుక్రవారం నేలమట్టం చేసింది. ఇటిని అద్దెకు తీసుకొని ఆ ఇంటి యజమానికి తెలియకుండా చుట్టూ ఉన్న ప్రభుత్వ,ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను ఆక్రమించిన కబ్జాదారుడు.. హోటల్, హాస్టల్‌కు అద్దెక్కిచ్చి నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నాడు. ఈ విషయంపై హైడ్రాకు ఇంటి యజమాని ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా.. గతంలోనే కిరాయిదారుడికి నోటీసులు ఇచ్చింది. సదరు కిరాయిదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ నిర్మాణాలపై ఎలాంటి హక్కు లేదని.. రోడ్డు, నాలాను ఆక్రమించి భవనాలు ఎలా నిర్మిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. నాలాతో పాటు రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించడంతో హైడ్రా రంగంలోకి దిగింది. దీంతో శుక్రవారం బుల్డోజర్లతో విరుచుకుపడి వాటిని నేలమట్టం చేసింది. ఆ ప్రదేశంలో జీహెచ్ఎంసీ చక్కటి పార్క్‌ను ఏర్పాటు- చేయనున్నట్టు- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా చర్యలను స్థానికులు అభినందించారు. ప్రభుత్వభూమిని కాపాడారని కొనియాడారు. ఈ కూల్చివేతల సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మైసూర్ పాక్‌లో .. పాక్ మాయం !

## ఇక స్వీట్లల్లో పాక్ స్థానంలో శ్రీ చేరిక

## మైసూర్ శ్రీగా స్వీటుకు నామకరణం

**జయపుర,మే 23(సమయజ్యోతి):**

మైసూర్పాక్‌లో పాక్ మాయమయ్యింది. దాని స్థానంలో శ్రీ వచ్చిచేరింది. ఇప్పుడు మైసేర్ పాక్ స్వీటుకాస్తా మైసూర్ శ్రీ గా మారింది. వినడానికి ఆశ్యర్యంగా ఉన్నా..ముమ్మాటికీ నిజం. పాక్ అనే శబ్దం లేకుండా స్వీట్ల పేర్లన్నీ మారాయి. చివరన అన్నింటికీ శ్రీ చేరింది. పహల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్‌పై యావత్ భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజంలో ఏకాకిని చేయాలన్న డిమాండ్లు వినిపించాయి. ఇదే సమయంలో నెట్టింట మరో చర్చ మొదలైంది. మైసూర్‌పాక్ పేరును మార్చాలని కొందరు సోషల్‌మీడియాలో ప్రతిపాదనలు చేశారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి దీనిపై మీమ్స్ కూడా చేశారు. ఈ డిమాండ్ ఓ వ్యాపారికి బాగా నచ్చేసింది. అందుకే తమ దుకాణంలో విక్రయించే స్వీట్లలో 'పాక్' పదాన్ని తీసేసి కొత్త పేర్లు పెట్టారు. మైసూర్ పాక్ ను 'మైసూర్ శ్రీ'గా మార్చేశారు.రాజస్థాన్‌లోని జైపుర్‌లో గల ప్రముఖ 'త్యోహార్ స్వీట్స్' యజమాని ఈమేరకు తమ దుకాణంలో మార్పులు చేశారు. మైసూర్ పాక్‌తో పాటు-.. మోతీ పాక్, ఆమ్ పాక్, గోంద్ పాక్ పేర్లను మార్చి.. మైసూర్ శ్రీ, మోతీ శ్రీ, ఆమ్ శ్రీ, గోంద్ శ్రీ అని కొత్త పేర్లు పెట్టారు. స్వర్ణ భాషం పాక్, చాందీ భాషమ్ పాక్‌ను కూడా స్వర్ణ శ్రీ, చాందీ శ్రీగా మార్చేశారు. దీనిపై ఆ దుకాణం యజమాని మాట్లాడుతూ.. దేశభక్తి అనేది కేవలం సరిహద్దుల్లో ఉంటే సరిపోదు. ప్రతి పౌరుడికి దేశంపై ప్రేమ ఉండాలి. అందుకే మేం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.వాస్తవానికి 'పాక్' అనే పదం పాకం నుంచి వచ్చింది. కొన్ని భాషల్లో చక్కర లేదా బెల్లంతో చేసే పదార్థాన్ని కూడా పాకం అని పిలుస్తాం. ఇక్కడ ఈ పదానికి పాకిస్థాన్‌తో సంబంధం లేకపోయి నప్పటికీ.. దాన్ని పలికే శబ్దం ఆ దేశాన్ని గుర్తుచేసేలా ఉండటంతోనే పేరు మార్చినట్లు తెలిపారు. 'శ్రీ' అనే పదం శుభానికి సూచికగా పెట్టినట్లు పేర్కొన్నారు. మొత్తానికి ఉత్తరాది మైసూర్ శ్రీ ఇప్పుడు ఫేమస్సానుంది.

# చీటింగ్ కేసులో ట్యాపింగ్ శ్రవణ్ రావు

## కస్టీ విచారణకు తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్,మే 23(సమయజ్యోతి):**

చీటింగ్ కేసులో శ్రవణ్ రావును పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. అఖండ సంస్థను మోసం చేసిన వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. రూ.6.58 కోట్లపై ప్రశ్నించడంతో పాటు బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తున్నారు. చీటింగ్ కేసులో శ్రవణ్ రావును నాంపల్లి కోర్టు ఒక్కరోజు పాటు- కస్టడీకి అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో చంచల్ గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న శ్రవణ్ రావును శుక్రవారం సీసీఎస్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రవణ్ రావుపై చీటింగ్ కేసు నమోదు అయ్యింది. అఖండ సంస్థకు కోట్లలో నష్టం కలిగించడంతో పాటు మోసానికి పాల్పడ్డారంటూ బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎకోర్ ఇండస్ట్రీ నుంచి ముడి ఇనుమును కొనుగోలు చేస్తే టన్నుకు భారీగా లాభం ఉంటుందంటూ అఖండ ఎంటర్ ప్రైసెస్ సంస్థ నుంచి రూ. రూ.6.58 కోట్లు- తీసుకుని మోసానికి పాల్పడ్డాడు శ్రవణ్ రావు. అయితే డబ్బులు తీసుకున్నాక కట్టకుండా అమెరికాకు పారిపోయాడంటూ అఖండ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో శ్రవణ్‌రావుపై పోలీసులు కేసు నమోదు చేసి ఈనెల 13న అరెస్ట్ చేశారు. ఆపై జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో శ్రవణ్ రావుకు సంబంధించిన బ్యాంక్ లావాదేవీలు, ఆయన కంపెనీకి సంబంధించిన ఆర్థిక పరమైన లావాదేవీలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇదే కేసులో శ్రవణ్ రావుతో పాటు ఆయన భార్య స్వాతి రావును కూడా చేర్చారు. ఈ కేసులో శ్రవణ్ రావు భార్య ఏ4 నిందితురాలిగా ఉన్నారు. ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు నిందితుడిని ఐదురోజుల పాటు- కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు. వాదనలు విన్న న్యాయస్థానం నిందితుడిని ఒక్క రోజు పాటు- కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో నేడు శ్రవణ్‌రావును పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఈరోజు సాయంత్రం 5:30 గంటల వరకు శ్రవణ్ రావును విచారణ జరుపనున్నారు. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన తర్వాత జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది.

# యధావిధిగా డిఎస్సీ, టెట్ పరీక్షలు

## షెడ్యూల్ వాయిదాను

## తిరస్కరించిన సుప్రీం

**న్యూఢిల్లీ,మే 23(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ, టెట్‌కు లైన్ క్లియర్ అయింది. ఇప్పటికే విడుదలైన డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ వాయిదా వేయాలని కోరుతూ ఆరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. ఏవైనా సమస్యలు ఉంటే హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం సూచించింది. టెట్, డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ- విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

# కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు ఘన సన్మానం



**హుజురాబాద్ 23 మే సమయజ్యోతి:**

ముఖ్య అతిథులుగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్, టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ హుజురాబాద్ పట్టణంలోని స్థానిక న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ ఫోటోకాన్ కరాటే దు అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో బెల్ట్ మెరిట్ టెస్టులో కరాటే విద్యార్థులు విజయం సాధించిన సందర్భంగా విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనైనది. ఇట్టి సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్ గారు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, బెల్ట్ మెరిట్ టెస్టులలో విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ను తన వృత్తిగా ఎంచుకొని ఎంతోమంది విద్యార్థుల ను తీర్చిదిద్దుతు వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న కృషీవలుడు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ను మనస్ఫూర్తిగా అభినందించి నారు. కరాటే విద్యార్థులను మానసికంగా పరిపక్వత చెందునట్లు చేయడమే కాకుండా శారీరకంగా దృఢ పరుస్తుందని, అదేవిధంగా కరాటే పిల్లలలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తూ వారు సమాజంలోని ఏ సమస్యనైనా ఎదుర్కోవడానికి సంసిద్ధులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తూ తమను తాము రక్షించుకోవడానికి కరాటే దోహదపడుతుందని వారు విశ్వాసాన్ని వ్యక్తపరిచినారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా గణేష్,, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్ ,ప్రైవేట్ కాలేజ్ ప్రిన్సిపాల్ పెండ్యాల రాజిరెడ్డి, కరాటే అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అంబాల ప్రభాకర్ , బత్తుల రాజ్కుమార్, టి.గోపాల్, కరాటే మాస్టర్లు ఎస్కే జానీ,శ్రీనాథ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ప్రత్యేక అలంకరణలో పిల్లలమర్రి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి

## - ఆలయ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 23సమయజ్యోతి:**



మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా స్వామి వారిని అర్చకులు ముడుంభై రఘువరన్ ఆచార్యులు విశేషంగా అలంకరించారు. శుక్రవారం కావటంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. అర్చకుడు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం స్వామి వారికి పుష్పాలంకరణ సేవ ఉంటుందని భక్తులు ఈ సేవలో పాల్గొని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి కృపకు పాత్రులు కాగలరు అని తెలిపారు. అనంతరం దేవాలయ నిర్మాణ ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో కీ. శే ఉమ్మెంతల చక్రపాణి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయన విగ్రహానికి నివాళులర్పించి తదుపరి చకిలం సుదర్శన్ రావు సేకరించి రచించిన చెన్నకేశవ స్వామి ఆలయ చరిత్ర (త్రిమూర్తి నివాస క్షేత్రం పిల్లలమర్రి) పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెత్తల ఆహ్లాద రావు, హరి ప్రసాద్, జగన్నాథ రావు, వరప్రసాదరావు ,చక్రధర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ గూకంటి రాజాబాబు రెడ్డి కమిటీ సభ్యులు కందకట్ల రాంబాబు, మల్లికార్జున్ ,శంకర్,గ్రామస్తులు రాపర్తి మహేష్ ,సోమగాని లింగస్వామి ,చెరుకుపల్లి శ్రీనివాస్ ,గడ్డం వెంకటేశ్వర్లు, సైదులు ,తూటిపల్లి సత్తయ్య ,అంక బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు

## - మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

**తొర్రూరు మే 23సమయజ్యోతి**

తొర్రూరు మున్సిపాలిటీకి కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ తెలిపారు.. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫిఫ్టీన్ ఫైనాన్స్ నిధులతో నూతన జెసిబిని రెండు స్వచ్ఛ ఆటోస్ ఒక వాటర్ ట్యాంకర్ స్పెషల్ ఆఫీసర్ మరియు అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో ఆమోదం పొందిన తర్వాతనే జెసిబి స్వచ్ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగిల్ కటింగ్ పైప్లైన్ల లీకేజీలు మరియు డంపింగ్ యార్డ్ నిర్వహణకు కచ్చా డ్రైన్ మరియు నూతన పైపులైన్ నిర్వహణకు,ఉపయోగపడుతుందని జెసిబి ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటిని సిడిఎంఏ అప్రూవల్ పొందిన హాకా నుండి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్. మేనేజర్ కట్ట స్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. సీనియర్ అసిస్టెంట్ రాజయ్య. పట్టాభి కనకరాజు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి తొర్రూరు రూరల్ (గ్రామీణ) మండలం నూతన కార్యవర్గం నియామకం

**తొర్రూరు మే 23సమయజ్యోతి**

తొర్రూరు రూరల్ మండలం నూతన కార్యవర్గాన్ని బిజెపి అసెంబ్లీ కన్వీనర్, తొర్రూరు రూరల్ మండలం కమిటీ సంరచన ఇంచార్జి పూసాల శ్రీమాన్ ప్రకటించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్, జిల్లా నాయకులు దేవరకొండ విష్ణు వర్ధన్ చారి గుండా సురేష్, మర్క సందీప్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తొర్రూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షునిగా గట్టు రాంబాబు (అమ్మాపురం)ఉపాధ్యక్షులు గా 1) దాసరి ఉమేష్(గుర్తూరు ) 2)సిరిపాటి విశాల్ (అమ్మాపురం) 3)దాసరోజు సంతోష్ (పోలేపల్లి) 4)వేల్పుగొండ రవితేజ (చీకటయపాలెం) ప్రధాన కార్యదర్శులుగా: 1) కొండా యాకన్న (వెంకటాపురం) 2) గుగులోత్ భాస్కర్ నాయక్ (కొమ్మనపల్లి)కార్యదర్శులు గా: 1) తాడిశెట్టి నవీన్ (పటేల్ గూడెం) 2)గొనె మహేష్ (కంఠయపాలెం) 3) రంగు కుమార్ (ఖానాపురం) 4) భూక్యా నరేందర్ (అమర్ సింగ్ తండా)కోశాధికారి గా: మేడి సామంత్(సోమారం) తోపాటు మండల కార్యవర్గ సభ్యులుగా 34 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది.



# మండల స్థాయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం

**నాగర్ కర్నూల్, మే 23, సమయజ్యోతి:**

మండల స్థాయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లింగాల కేంద్రంలో నిర్వహించబడుతుంది. పాఠశాలలో విద్యార్థుల్లో అన్ని సబ్జెక్టులో ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఈరోజు నాలుగవ రోజు గణితము పై అనేక రకాల యాక్టివిటీస్ తో శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా రిసోర్స్ పర్సన్ నెహ్రూ ప్రసాద్ గారు సందర్శించి పాఠశాలల బలోపేతానికై ఉపాధ్యాయులు %ఖీూచీ% కార్యక్రమంలో భాగంగా ఇంగ్లీష్ మీడియం బోధన తప్పనిసరిగా జరిగేలా చూడాలని తెలియజేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు బై సూచనలు చేశారు. కొంతమంది ఉన్నారు మండల విద్యాధికారి వశీర్ అహ్మద్ గారు శిక్షణలోని మెలకువలను పాటిస్తూ పాఠశాలలో విద్యార్థులలో ప్రగతి సాధించాలని , పేరెంట్స్ తో సంప్రదించి పాఠశాల బలోపేతానికి ప్రయత్నం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్పిలు కే బాలాంజనేయులు, సౌజన్య, ఆజాజ్, వెంకటేశ్వర్లు, జ్యోతి పాల్గొనడం జరిగింది.



# తెల్కపల్లీ ఐకెపి వరిదాన్యం కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శన , కొమ్ము శ్రీను

**నాగర్ కర్నూల్, మే 23, సమయజ్యోతి:**

" తెల్కపల్లీ ఐకెపి వరిదాన్యం కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు , కొమ్ము శ్రీను వరిధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం చూశారు అది 25% వచ్చిందీ అలా ఇద్దరు ముగ్గురి రైతుల ధాన్యాన్ని తేమ శాతం చూశారు వాళ్ళది 18,19 వచ్చింది. తేమ శాతం కరెక్ట్ ఉంటే రైతులను ఇబ్బంది పెట్టకుండా కోణాలని, రైతులు కూడ సహకరించాలని తెలిపారు, మండల తహసీల్దార్ సర్, సీసీ నరసింహ మార్కెటింగ్ ఇన్చార్జి, మార్కెటింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# భాషా సంస్కృతులను ప్రతిబింబించేలా తరగతి గదిలో పండితుల బోధనలు కొనసాగాలి

## - రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ అనురాధ

**నాగర్ కర్నూల్, మే 23, సమయజ్యోతి:**

తరగతి గది బోధన భాష, సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉండాలి అంటే, విద్యార్థుల సాంస్కృతిక, భాషా నేపథ్యాలను గౌరవించి, బోధనను వారికి అర్థమయ్యే ఆసక్తికరమైన రీతిలో భాషా పండితులు బోధన తరగతులను అందించాలని భాషా పండితుల రాష్ట్ర స్థాయి రిస్సర్స్ పర్సన్ అనురాధ అన్నారు .

శుక్రవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న తెలుగు, హిందీ భాషా పండితుల శిక్షణా తరగతులను ఆమె సందర్శించి, శిక్షణకు హాజరైన భాషా పండితులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ....మాతృభాషా పై విద్యార్థులు పట్టు సాధించేలా బోధనా పద్ధతులను ప్రతి ఉపాధ్యాయుడు విధిగా నిర్వర్తించాలన్నారు. భాషా పండితులు తమ బోధనా పద్ధతులను ఆకర్షణీయ వాతావరణం కల్పించుకోవాలన్నారు. తరుగతి గది బోధనలో భాషా సంస్కృతులను ప్రతిబింబించడం ద్వారా, విద్యార్థులకు తమ సాంస్కృతిక, భాషా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి, విభిన్న సంస్కృతులను అర్థం చేసుకోవడానికి అవకాశం లభిస్తుందని ఆమె చెప్పారు. అంతేకాకుండా, ఇది తరగతి గదిలో ఒక స్నేహపూర్వకమైన, సంక్షేమ వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడుతుందని, సూచించారు. మాతృభాషాలో విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అనుసరించాల్సిన ఆవశ్యకతపై ప్రతి భాషా పండితుడు దృష్టిసారించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో తెలుగు, హిందీ భాషా పండితుల ఆర్పీలు కమలేకర్ నాగేశ్వరరావు సలీం యాకూబ్ అలీ షఫీ, జ్ఞానేశ్వర్ బాలయ్య శ్రీనివాసులు గౌడ్ వెంకట్ స్వామి గౌడ్, భాషా పండితుల అధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ మొదటి విడత ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం

**నాగర్ కర్నూల్, మే 23, సమయజ్యోతి:**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ మొదటి విడత శిక్షణ కార్యక్రమం తెలుగు ఐదు రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం తెలుగు ఉన్నత పాఠశాల స్థాయి ఉపాధ్యాయులకు సామర్థ్యాల పెంపుకై శిక్షణ కార్యక్రమంలో భాగంగా పద్య వైభవం సెషన్ ఉదయం పూట నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ స్వామి డిఆర్పి నారాయణపేట నవరసబరితమైనటువంటిది పద్యము అని నవరసభరితలను సరిపోల్చుతూ భాగవత భారత పద్యాలను పాడి ఉపాధ్యాయులందరిని మంత్రముగ్ధుల్ని చేశారు ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ డీఈఓ నాగర్ కర్నూల్ ఏఎమ్ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సెషన్ను శ్రీ ఎం బాలయ్య డిఆర్పి పద్యాల యొక్క గొప్పతనాన్ని గురించి వివరించారు కార్యక్రమంలో డిఆర్పీలు శ్రీ పి జ్ఞానేశ్వర్ శ్రీ కె వెంకటస్వామి గౌడ్ శ్రీ జి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు నాగర్ కర్నూల్ కొల్లాపూర్ డివిజన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు





# తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణా

**నాగర్ కర్నూల్, మే 23, సమయజ్యోతి:**

తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గంలో గల అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో ఈ నెల 29, 30 వ తేదీలలో నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్టులకు తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా తరగతులకు హాజరుకావడానికి ఆసక్తి గల వర్కింగ్ జర్నలిస్టులు తమ పేర్లను నాగర్ కర్నూల్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలోని లక్ష్మణ్, కి (8555947018 ) నేటి నుంచి ఈ నెల 27.05.2025 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారును ఢీకొన్న లారీ: ఆరుగురు దుర్మరణం

**ఒంగోలు,మే 23(సమయజ్యోతి):**

ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు– వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వద్దనున్న మహాబలిపురం వెళ్లి.. బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు– చేసుకుందని వెల్లడించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు– పోలీసులు వివరించారు. ప్రమాద సమయానికి ముందు కారు, లారీలు రెండు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని.. అందుకే ప్రమాద తీవ్రత బాగా పెరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా మరణించారని చెప్పారు. కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

## వేకువ జాము కావడంతో తప్పిన ముప్పు

**విశాఖపట్టణం,మే 23(సమయజ్యోతి):**

ఉక్కునగరం విశాఖ స్టీల్ ప్లాంట్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎస్‌ఎంఎస్–2 లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన స్టీల్ ప్లాంట్ అగ్నిమాపక సిబ్బందిమంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆస్తి నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. అయితే ప్రమాద సమయంలో కార్మికులు విధుల్లో లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. అగ్నిప్రమాదం తెల్లవారుజామున జరగడంతో కార్మికులు విధులకు హాజరు కాలేదు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై స్టీల్ ప్లాంట్ అధికారులు ఇంతవరకూ స్పందించలేదు. ఆస్తి నష్టం ఏ మేర జరిగిందనే విషయాలు తెలియరాలేదు. దీనిపై అధికారులు అంచనా వేస్తున్నారు. స్టీల్ ఎ÷–లాంట్ ఎస్‌ఎంఎస్–2లో ద్రవపు ఉక్కు ప్రమాదాలు జరుగుతుంటాయని కార్మికులు చెబుతున్నారు. అయితే ఈ ప్రమాదంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. ఒకవైపు కార్మికులు చేస్తున్న దీక్ష.. మరోవైపు ఈ ప్రమాదం జరగడం.. సమయానికి కార్మికులు విధులకు వెళ్లకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అంటున్నారు. కాగా, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు సమ్మె చేపట్టారు. మంగళవారం నుంచి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. వారి సమ్మెకు సంఘీభావంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు సైతం ఒకరోజు సమ్మె చేపట్టారు. ఉద్యోగులకు నోటీసులు.. కార్మికుల తొలగింపునకు నిరసనగా విధులు బహిష్కరించాలని నిర్ణయించారు. తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, రెగ్యులర్ ఉద్యోగులకు 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణం చెల్లించాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు– ప్రకటించాలన్న డిమాండ్లతో కార్మికులు సమ్మెకు దిగారు. మరోవైపు కార్మికులకు మద్ధతుగా ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. స్టీల్ ప్లాంట్‌లో విధుల నుంచి తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవడంతోపాటు– వారి డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలని షర్మిల డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు మద్దతుగానే తాను నిరాహార దీక్షకు దిగినట్లు తెలిపారు. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకున్న షర్మిల.. స్టీల్ ప్లాంట్ వద్ద దీక్ష ప్రారంభించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్న కార్మికులకు ఆమె మద్దతు తెలిపారు.

# కేంద్రమంత్రులతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు

### జితేంద్ర సింగ్‌తో భేటీ..అంతరిక్ష తయారీ ఆవిష్కరణపై చర్చ

### రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పణ

### సిఆర్ పాటిల్‌తో భేటీలో బనకచర్లపై ప్రత్యేకంగా చర్చ

### గోదావరి మిగులు జలాలు వాడుకోవడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి

**న్యూఢిల్లీ,మే 23(సమయజ్యోతి):**

హస్తిన పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, భూ విజ్ఞాన శాఖల మంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఒక సమగ్ర ప్రతిపాదనను సీఎం సమర్పించారు. ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు.ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశర చేస్తుందని వివరించారు. వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు సిద్ధమైన మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు.కేంద్రం ఈ విప్లవాత్మక మార్పులను గుర్తించి, తగిన విధంగా భాగస్వామ్యం కల్పిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం కలిశారు. ఈ సమావేశంలో పోలవరం – బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. గోదావరి వరద నీటిని ఏపీలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యం. జల్ జీవన్, బ్లూ రివల్యూషన్, మేక్ ఇన్ ఇండియా వంటి జాతీయ మిషన్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును కూడా ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. పోలవరం–బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల డీపీఆర్ త్వరలో సమర్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లడానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు అభ్యర్థించారు. శుక్రవారం ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం సమావేశమై... ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్ టాప్ కేటాయింపులు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. కేంద్రం సహకరిస్తే పునరుద్పాదన ఇంధన వినియోగంలో ఏపీ.. భవిష్యత్‌లో దేశానికి మార్గనిర్దేశం చేయగలదని అన్నారు. ఆపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ– అయిన సీఎం చంద్రబాబు.. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరో స్పేస్ ప్రాజెక్టులపై చర్చించారు. సిఎం వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, చందరశేఖర్, ఎంపి లావు కృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.



# ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు

### బిసలిలకు పదివే సబ్సిడీ అందించాలని వినతి

### క్లీన్ ఎనర్జీకి సహకరించాలని కేంద్రమంత్రికి వినతి

### కేంద్రమంత్రి జోషితో చర్చించిన చంద్రబాబు

### ట్విట్టర్ ద్వారా వివరాలు వెల్లడించిన సిఎం

**న్యూఢిల్లీ,మే 23(సమయజ్యోతి):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు. శుక్రవారం ఉదయం న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం సంతృప్తిని ఇచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ– అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సీడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు– వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు– క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు– చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఉదయం కేంద్రమంత్రి ప్రహాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీ డిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సీడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024–29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టు–కుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటు–లోకి తీసుకు వస్తుందన్నారు. ప్రతిపాదిత యుటిలిటీ– నేతృత్వంలోని రూఫ్‌టాప్ మోడల్ ఏపీ విద్యుత్ కొనుగోలు వ్యయాలను తగ్గించడంతో పాటు–, బలహీన వర్గాలకు సాధికారత కల్పిస్తుందని, ఉద్యోగ కల్పనను ప్రోత్స హిస్తుందన్నారు. కేంద్రం సహకరిస్తే ఆంధప్రదేశ్ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి మున్ముందు మార్గనిర్దేశర చేయగలదని, ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్ రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# ధైర్యంగా పనిచేయండి

### మీ వెంటే నేను ఉంటానన్న పరిటాల శ్రీరామ్

**అనంతపురం,మే 23(సమయజ్యోతి):**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పరిటాల శ్రీరామ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజవర్గం మినీ మహానాడులో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు అర చెయ్యే ఆయుధం అవుతుందన్నారు.. సమయం మించి పోలేదు.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ధర్మవరం నాకు చాలా ఓపిక నేర్పించిందన్న ఆయన.. కానీ, నాలో ఉన్న ఒరిజనల్ అలానే ఉందన్నారు.. పొద్దు మునగాలంటేనే సమయం పడుతుంది.. ఎందుకు మీరు డీలా పడిపోతున్నారు..? అని ప్రశ్నించారు.. మీరు తప్పి చేసినా, ఒప్పు చేసినా మీ వెంటే ఉంటాను.. నా వెంట నడిచిన వచ్చిన వారినెవర్ని మర్చిపోలేదు అంటూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.. ఎవర్ని చూసో భయపడాల్సిన పని లేదు.. గ్రామాల్లో ధైర్యంగా పనిచేయండి అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. టీడీపీ సీనియర్ నేత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్.. కాగా, గత ఎన్నికల్లో ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగాలని బావించారు పరిటాల శ్రీరామ్.. ఆ నియోజకవర్గంపై కేంద్రీకరించి పనిచేశారు.. అయితే, కూటమి పొత్తుల్లో భాగంగా.. ఈ స్థానాన్ని బీజేపీకి కేటాయించారు చంద్రబాబు నాయుడు.. దీంతో, ఆ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ– చేసిన సత్యకుమార్ యాదవ్.. విజయం సాధించారు.. ఆ తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు.. అయితే, ధర్మవరం నియోజకవర్గం మహానాడులో ఇప్పుడు పరిటాల శ్రీరామ్ చేసిన వ్యాఖ్యలు చర్చగా మారాయి..


# మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

### ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు

### అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

**విజయవాడ/హైదరాబాద్,మే 23(సమయజ్యోతి):**

యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు– రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు– ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి–వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.




# ఆస్తుల పంపకంపై నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు

## పౌరసరఫరాల భవనం తెలంగాణకు అప్పగింత

## వివాదాలు లేకుండా చర్చించుకోవాలని నిర్ణయం

**విజయవాడ,మే 23(సమయజ్యోతి):**

నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాస్ అయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా నాదెండ్లకు ఇవ్వాలన్నారు. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇరు రాష్ట్రాల విధానాలు, బెటర్ టెక్నాలజీ గురించి చర్చించినట్లు తెలిపారు. కాకినాడ పోర్ట్ నుంచి రైస్ ఎక్స్ పోర్ట్ చేస్తున్నామని.. ఇల్లీగల్ రైస్ కట్టడి గురించి మాట్లాడినట్లు చెప్పారు. ఆస్తుల బదలాయింపు గురించి మాట్లాడుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజనలో సివిల్ స్లపై సగం బిల్డింగ్ ఏపీకి వెళ్ళిందని.. రెసిడెంట్స్ ప్లాట్ 16 పంజాగుట్టలో ఉన్నాయి. తెలంగాణకే రాబోతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ సివిల్ స్లపై ఆఫీస్ బిల్డింగ్ ఇరుగ్గా ఉందని.. బయట మీటింగ్ లు పెట్టాల్సి వస్తోందన్నారు. ఫుడ్ రిలేటెడ్ డిపార్ట్ మెంట్ లు ఇక్కడే ఉండాలని ఈ ఏపీ బిల్డింగ్ అడిగినట్లు తెలిపారు. జూన్ 1 నుంచి పూర్తి బిల్డింగ్ మనకు అప్పగిస్తున్నారని స్పష్టం చేశారు. సివిల్ స్లపై ఆస్తులపై చర్చలు జరిగాయని.. కార్పొరేషన్ కు ఉన్న ఆస్తుల బదిలీ మీద మాట్లాడుతున్నట్లు– వెల్లడించారు. అనంతరం ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని... ఎవ్వరూ సమస్యలు ఎదుర్కోవద్దని.. ప్రజలకు మేలు చెయ్యాలని మా ఉద్దేశం. వీలైనంత త్వరగా మంచి వాతావరణంలో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయం. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ స్లపై భవన్ ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు.




తెలంగాణలో అమల్లో ఉన్న టెక్నాలజి మార్పులను మేము అందుకుంటాం. తెలంగాణలో కొన్ని అద్భుతమైన సంస్కరణలు చేశారు. కాకినాడ నుంచి పిలిప్పిన్ కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం.. దానికి అవసరమైన అన్ని సౌకర్యాల మీద చర్చించాం. ఆస్తుల బదిలీ జరగాల్సిన అవసరం ఉంది. రైతాంగానికి మేలు జరిగేలా ఆహార భద్రతలో లోపాలు లేకుండా చెయ్యాలని ఉద్దేశ్యం. జూన్ 12 నుంచి పాఠశాలల్లో సన్న బియ్యం అందించనున్నాం. ఎక్స్ పోర్ట్ మీద కూడా చర్చించాం... వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేది మా ఉద్దేశ్యం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# ఐపీఎల్‌లో అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్లు

ఐపీఎల్ 2025 లీగ్ దశ దాదాపు ముగింపుకు వచ్చేసింది. ఇక మిగిలింది ప్లే ఆఫ్, ఫైనల్ మ్యాచ్‌లే. ఈ నేపథ్యంలో అత్యధికసార్లు టైటిల్ గెల్చిన జట్లుగా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ నిలిస్తే కేకేఆర్ జట్టు మూడు సార్లు టోర్నీ గెల్చుకుంది. అయితే కొన్ని జట్లు టైటిల్ గెలవకపోయినా అత్యధిక సార్లు ప్లే ఆఫ్ చేరాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18 మరి కాస్సేపట్లో ముగుస్తోంది. ఈ 18 సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఇదే జట్టు 12 సార్లు అత్యధికంగా ప్లే ఆఫ్స్ చేరింది. ఈ జట్టు తాజాగా 2023లో టోర్నీ గెల్చుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ తరువాత అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్టు ముంబై ఇండియన్స్. 10 సార్లు ప్లే ఆఫ్ చేరగా 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఈ జట్టు చివరిసారిగా 2020లో టైటిల్ సాధించింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయిన ఆర్సీబీ 10 సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈ సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 17 పాయింట్లు సాధించి 2వ స్థానంలో ఉంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 8 సార్లు ప్లే ఆఫ్‌కు చేరింది. మూడు సార్లు ట్రోఫీ గెల్చుకుంది. 2012, 2014 తరువాత గత ఏడాది 2024లో టైటిల్ గెల్చుకుంది. ఈసారి మాత్రం ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటి వరకు 7 సార్లు ప్లే ఆఫ్ చేరగా రెండు సార్లు టైటిల్ గెల్చుకుంది. 2009లో దెక్కన్ ఛార్జర్స్ పేరుతో 2016లో ఎస్ఆర్‌హెచ్ పేరుతో గెల్చుకుంది. గత ఏడాది 2024లో ఫైనల్‌లో పరాజయం చెందింది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు 6 సార్లు ప్లే ఆఫ్ చేరాయి. రాజస్థాన్ రాయల్స్ 2008లో ఓసారి టైటిల్ గెల్చుకుంది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ వరకు చేరింది. పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 సార్లు ప్లే ఆఫ్ చేరింది కానీ టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి 17 పాయింట్లతో ఇప్పటికే ప్లే ఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టు తొలి సీజన్ 2022లోనే ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు మూడోసారి ప్లే ఆఫ్ చేరింది. లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈసారి ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమించింది.



## గిల్ కొట్టిన బంతికి ఆకాష్ సింగ్‌కు తీవ్ర గాయాలు



ఐపీఎల్ 2025లో ఒక భయానక ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో, గుజరాత్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ కొట్టిన బలమైన షాట్ ప్రత్యర్థి బౌలర్ ఆకాష్ సింగ్ చేతికి తగలడంతో తీవ్ర గాయం జరిగింది. షాట్ అతడి కుడిచేతి పై భాగాన్ని నేరుగా తాకడంతో రక్తం చిందిపోయింది. ఈ దృశ్యం చూసిన ప్రేక్షకులందరూ కంగారుపడేలా అయింది. ఆకాష్ వెంటనే మైదానాన్ని విడిచిపెట్టగా, అతడి ఓవర్‌ను అవేష్ ఖాన్ పూర్తిచేశారు. లక్నో జట్టు 235 పరుగుల భారీ స్కోరును కాపాడేందుకు పోరాడుతున్న సమయంలో, ఆకాష్ గాయం బలమైన ఎదురుదెబ్బగా భావించబడింది. అయితే ఊరట కలిగించే విషయం ఏమిటంటే, ఆకాష్ కొన్ని ఓవర్ల తర్వాత మళ్లీ మైదానంలోకి వచ్చాడు. గాయం కారణంగా అతడు స్పష్టంగా అసౌకర్యంగా ఉన్నప్పటికీ, తన తొలి ఓవర్‌లోనే జోస్ బట్లర్‌ను అవుట్ చేయడం ద్వారా తన శారీరక స్థితిని లెక్క చేయకుండా బౌలింగ్‌లో తన ప్రభావాన్ని చూపించాడు. అతడు వేసిన ఆ డెలివరీ అద్భుతంగా ఉండటంతో, గాయం అతని సామర్థ్యాన్ని ప్రభావితం చేయలేదని స్పష్టమైంది. ఈ మ్యాచ్‌లో లక్నో బ్యాటింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. మిచెల్ మార్ష్ 64 బంతుల్లో 117 పరుగులు చేసి దుమ్మురేపాడు. అతడికి తోడుగా నికోలస్ పూరన్ 27 బంతుల్లో 56 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ ఇద్దరి హోరాహోరీ షాట్లతో లక్నో జట్టు 235/2 భారీ స్కోరును నమోదు చేసింది. గుజరాత్ జట్టు ప్రతిస్పందనలో ధైర్యంగా ఆడింది. జోస్ బట్లర్ అవేష్ ఖాన్ బౌలింగ్‌లో వరుసగా ఫోర్లు, సిక్సర్లు బాది భారీ రన్ వేగాన్ని పెంచాడు. అయితే లక్నో బౌలర్ విల్ ఓ'రూర్కే 3/27తో కీలకమైన వికెట్లు తీసి గుజరాత్ అభిప్రాయాలను దెబ్బతీశాడు. షారుఖ్ ఖాన్ 29 బంతుల్లో 57 పరుగులు చేసినప్పటికీ, ఇతర బ్యాట్స్‌మన్ విఫలమయ్యారు. గుజరాత్ చివరికి 202/9తో పరాజయం పాలైంది. లక్నో జట్టు 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో గుజరాత్ జట్టు ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోలేదు కానీ, టాప్-2లో నిలిచే అవకాశాలకు గట్టి దెబ్బ తగిలింది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మాన్ గిల్ బలంగా కొట్టిన బంతి ఆకాష్‌కు గాయం కలిగించడం దురదృష్టకరం అయినప్పటికీ, అతడు తిరిగి బౌలింగ్ చేసి వికెట్ తీసి మళ్లీ నిలబడడం స్ఫూర్తిదాయకం. ఐపీఎల్‌లో నిత్యం క్రియాశీలకత, ఆత్మవిశ్వాసం, రగిలే పోరాటం ఇలా అన్నింటినీ ఈ మ్యాచ్ మళ్లీ ఒకసారి నొక్కిచెప్పింది.

## పంజాబ్ కింగ్స్ లో గందరగోళం

### ఛండీగఢ్ కోర్టులో పిటిషన్ దాఖలు

ఇండియన్ ప్రీమియర్? లీగ్?లో పంజాబ్? కింగ్స్ టీమ్?కు శ్రేయస్? అయ్యర్? నాయకత్వం వహిస్తున్నాడు. అతడి కెప్టెన్సీలో పంజాబ్? వరుస విజయాలతో దూసుకుపోతోంది. 11 ఏళ్ల తర్వాత పంజాబ్ ప్లేఆఫ్స్?కు అర్హత సాధించింది. ఈసారి టాప్?- 2లోనూ నిలిచే ఛాన్స్ ఉంది. ఇంతలో ఆ జట్టులో గందరగోళం ఏర్పడింది. పంజాబ్? కింగ్స్ సహ యజమాని ప్రీతి, ఆ జట్టు? డైరెక్టర్లు మోహిత్ బుర్మాన్?, నెస్ వాడియాపై ఛండీగఢ్? కోర్టులో పిటిషన్ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ఇద్దరూ సమావేశం నిర్వహించారంటూ పిటిషన్?లో పేర్కొన్నారు.?మోహిత్ బుర్మాన్, నెస్ వాడియా ఈ ఇద్దరూ నిబంధనలకు విరుద్ధంగా గత నెల సమావేశం నిర్వహించి, మునీశ్ ఖన్నాను కొత్త డైరెక్టర్‌గా ఎన్నుకున్నారని, ఆ నియామకాన్ని నిలిపివేయాలని ప్రీతి తన పిటిషన్?లో పేర్కొన్నారు. అలాగే ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా అమలు చేయకుండా చూడాలని పేర్కొన్నారు. కంపెనీ చట్టం 2013 ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఈ సమావేశం నిర్వహించారని ప్రీతి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే మోహిత్ బుర్మాన్, నెస్ వాడియా, ప్రీతి ఈ ముగ్గురు %ఖూం% డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లుగా ఉన్నారు. పంజాబ్ కింగ్స్ జట్టు ఈ కంపెనీకి చెందినదే. గతనెల 21న నిర్వహించిన సమావేశంలో ప్రీతితోపాటు మరో డైరెక్టర్ కరణ్ పాల్? కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే కొత్త డైరెక్టర్?గా మునీశ్ ఖన్నాను నియమించడాన్ని ప్రీతి వ్యవతిరేకించారు. ఈ క్రమంలోనే ఓనర్ల మధ్య వివాదం ముదిరింది. తాను ఈ మీటింగ్?కు హాజరైనప్పటికీ ఇది చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేశారని, ఈ నియామకాన్ని నిలిపివేయాలని ప్రీతి కోర్టును కోరారు.

## మిచెల్ మార్ష్ మెరుపు సెంచరీ



వరుస విజయాలతో ఐపీఎల్ సీజన్ 2025 తొలిస్థానంలో నిలిచి జోరు మీద ఉన్న గుజరాత్ టైటాన్స్‌కు లక్నో సూపర్ జియాంట్స్ ఝలక్ ఇచ్చింది. ప్లేఆఫ్స్‌కు తొలిసారి చేరుకున్న గుజరాత్ లీగ్ మ్యాచ్‌లో హ్యాట్రిక్ విజయాల అనంతరం ఒక ఓటమిని చవిచూసింది. ప్లేఆఫ్స్‌కు చేరకపోయినా పరువు నిలబెట్టుకోవాలనే కసితో ఆడిన లక్నో మంచి విజయాన్ని అందుకుంది. 33 పరుగుల తేడాతో ఎల్ఎస్‌జీ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 235 పరుగులు సాధించింది. మిచెల్ మార్ష్ బ్యాట్‌తో దుమ్మురేపడంతో భారీ స్కోర్ సాధ్యమైంది. చివరి రెండో లీగ్ మ్యాచ్‌లో మిచెల్ 64 బంతుల్లో 117 పరుగులతో అదరగొట్టాడు. 10 ఫోర్లతో చెలరేగగా.. 8 సిక్సర్లతో గుజరాత్ బౌలర్లపై విజృంభించాడు. ఓపెనర్ మర్‌క్రమ్ 36 పరుగులు చేయగా.. కెప్టెన్ రిషబత్ పంత్ 16 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్‌కు సహకరిస్తూ నికోలస్ పూరన్ 27 బంతుల్లో 56 పరుగులు చేసి అర్ధ శతకాన్ని నమోదు చేశాడు. 4 ఫోర్లు, 5 సిక్సర్లు బాది నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్ మార్ష్ బ్యాటింగ్ ముందు గుజరాత్ బౌలర్లు తేలిపోయారు. స్టార్ బౌలర్లు ఉన్నా కూడా లక్నోను పరుగులు తీయకుండా నియంత్రించలేకపోయారు. అర్షద్ ఖాన్, సాయి కిశోర్ మాత్రమే అతికష్టంగా రెండు వికెట్లు తీశారు. లక్నో విధించిన భారీ స్కోర్‌ను గుజరాత్ టైటాన్స్ సాధించలేకపోయింది. 9 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. షారూక్ ఖాన్ అర్ధశతకం మినహా మిగతా బ్యాటర్లు భారీ స్కోర్ సాధించలేకపోయారు. సాయి సుదర్శన్ (21) తక్కువ స్కోర్ చేయగా.. కెప్టెన్ శుభమన్ గిల్ నుంచి కూడా భారీ స్కోర్ రాలేదు. 35 పరుగులకు ఔటవగా.. జోస్ బట్లర్ 33 పరుగులు చేశాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్ 22 బంతుల్లో 38 పరుగులతో మెరిశాడు. అర్షద్ ఖాన్ (1), కగిసో రబాడా (2), రషీద్ ఖాన్ (4Ꮭ), సాయి కిశోర్ (1) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ప్లేఆఫ్స్ చేరకున్నా పరువు నిలుపుకోవాలనే ఉద్దేశంతో బ్యాటర్లు విధించిన స్కోర్‌ను లక్నో బౌలర్లు విజయవంతంగా కాపాడారు. స్కోర్‌ను నియంత్రిస్తూనే వికెట్లు పడగొట్టారు. విల్ రూర్కీ 3 వికెట్లతో టైటాన్స్‌ను చావుదెబ్బ కొట్టగా.. ఆవేశ్ ఖాన్, ఆయుశ్ బదౌనీ తలా రెండు వికెట్లు తీశారు. ఆకాశ్ సింగ్, షాబాద్ అహ్మద్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ప్లేఆఫ్స్‌కు ఎప్పుడో చేరిపోయిన గుజరాత్ టైటాన్స్ లక్ష్య ఛేదనలో కొంత నిర్లక్ష్యం కనిపించింది. ఈ మ్యాచ్ గెలిచినా ఎలాంటి ప్రయోజనం ఉండదనే భావనతో ఎలాంటి పోరాటం చేయలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏమాత్రం అప్రమత్తత లేకపోవడంతో ఓటమి చెందిన గుజరాత్ టైటాన్స్ ట్రోఫీ గెలవాలంటే ఆటపై పూర్తి దృష్టి సారించాల్సి ఉంది. ఫైనల్‌లో తలపడాల్సిన జట్టు ఇలా ఏమరుపాటుతో ఉంటే కప్ చేజారినట్టే.

## మరో రికార్డు ముంగిట సూర్య కుమార్ యాదవ్

ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ ఐపీఎల్ 2025లో అద్భుతంగా రాణిస్తున్నాడు. మే 21న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. సూర్యకుమార్ యాదవ్ అర్ధ సెంచరీ ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన సూర్యకుమార్ యాదవ్.. ఈ సీజన్‌లో సచిన్ టెండూల్కర్ 15 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది. సూర్యకుమార్ యాదవ్ కేవలం 36 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ తరఫున ఒక సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇప్పటివరకు క్రికెట్ దేవుడిగా పరిగణించబడే సచిన్ టెండూల్కర్ పేరు మీద నమోదైంది. 2010 ఐపీఎల్ ఎడిషన్‌లో సచిన్ టెండూల్కర్ మొత్తం 618 పరుగులు చేశాడు. ఆ సమయంలో సచిన్ అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించి ఐదు అర్ధ సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ 47.53 సగటుతో, 132.61 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ రికార్డు చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఏ బ్యాటర్ కూడా దానిని బ్రేక్ చేయలేకపోయారు. అయితే 2023 సంవత్సరంలో సూర్యకుమార్ యాదవ్ ఈ రికార్డుకు చాలా దగ్గరగా వచ్చాడు. ఈ సీజన్లో సూర్యకుమార్ యాదవ్ 16 మ్యాచ్‌ల్లో 605 పరుగులు చేశాడు. కానీ 618 పరుగులను చేరుకోలేకపోయాడు. ఈ సీజన్ గురించి చెప్పాలంటే సూర్యకుమార్ యాదవ్ ఈ సారి కూడా గొప్ప ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు సూర్యకుమార్ యాదవ్ 13 మ్యాచ్‌ల్లో 583 పరుగులు చేశాడు. అందులో సూర్యకుమార్ యాదవ్ సగటు 72.87, 170 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేయడానికి సూర్యకు ఇప్పుడు ఇంకా 36 పరుగులు మాత్రమే చేయాలి. లీగ్ దశలో వారికి ఒక మ్యాచ్ మిగిలి ఉంది. అందులో సూర్యకుమార్ యాదవ్ 600 మార్కును దాటగలడు. దీని తర్వాత ప్లేఆఫ్ మ్యాచ్‌లలో కూడా ఈ రికార్డును తన పేరిట నమోదు చేసుకునే సువర్ణావకాశం కూడా సూర్యకు లభిస్తుంది. ఈ క్రమంలో సచిన్ రికార్డును బ్రేక్ చేయగలడా అనేది ఆసక్తికరంగా మారింది.



## మూడు టెస్ట్‌లకే బుమ్రా..



ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నేడు ప్రకటించనుంది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడిన ఆటగాళ్లలో చాలా మంది ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికవ్వనున్నారు. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ పర్యటనకు వెళ్తున్న కుర్రాళ్లలో కూడా కొంతమందికి సీనియర్ టీమ్‌లో చోటు దక్కనుంది. భారత పేస్ విభాగాన్ని జస్‌ప్రీత్ బుమ్రా నడిపించనున్నాడు. అయితే టీమ్ సెలెక్షన్‌కు ముందు బుమ్రా.. బీసీసీఐకి బ్యాడ్ న్యూస్ చెప్పినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో తాను ఐదు టెస్టులు ఆడలేనని బుమ్రా బీసీసీఐకి సమాచారం ఇచ్చాడని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. మూడు టెస్ట్‌ల కంటే ఎక్కువ ఆడలేనని, అందుకు తన శరీరం సహకరించదని బుమ్రా.. సెలెక్టర్లకు స్పష్టం చేసినట్లు తెలిపింది. ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడి వెన్ను గాయానికి గురయ్యాడు. ఆఖరి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో గాయపడిన అతను సుదీర్ఘ కాలం జట్టుకు దూరమయ్యాడు. మళ్లీ ఐపీఎల్ 2025తోనే రీఎంట్రీ ఇచ్చాడు. వెన్ను నొప్పి నేపథ్యంలోనే జస్‌ప్రీత్ బుమ్రాను టీమిండియా లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించినట్లు వార్తలు వచ్చాయి. ఇప్పటికే బుమ్రా పలుసార్లు వెన్ను గాయానికి గురయ్యాడు. బుమ్రా గత మూడేళ్లుగా టెస్ట్‌ల్లో రోహిత్ శర్మకు డిప్యూటిగా వ్యవహరించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హిట్ మ్యాన్ గైర్హాజరీలో జట్టును నడిపించి అద్భుత విజయాన్ని కూడా అందించాడు. బౌలింగ్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఇప్పటికే పలు నివేదికలు వెలువడ్డాయి. అయితే శుభ్‌మన్ గిల్ ఇప్పటికే టెస్ట్ ఫార్మాట్‌లో లీడర్‌షిప్ గ్రూప్‌లో లేడు. కానీ టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం జింబాబ్వే పర్యటనలో తొలిసారి టీ20 ఫార్మాట్‌లో టీమిండియాను నడిపించాడు. శ్రీలంక పర్యటనతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మకు డిప్యూటీగా వ్యవహరించాడు. టెస్ట్‌ల్లో గిల్ కెప్టెన్‌గా ఎంపికైతే రిషభ్ పంత్‌కు వైస్ కెప్టెన్సీ దక్కే అవకాశాలు ఉన్నాయి. 2018 నుంచి రిషభ్ పంత్ టెస్ట్‌ల్లో రెగ్యులర్‌గా ఆడుతున్నాడు.

# కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య ప్రత్యేకం

## డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో ఆకట్టుకున్న అందాలరాశి

కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో అందాల రాశి ఐశ్వర్యారాయ్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. 22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్... మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించింది. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. 'ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్‌పై 'భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు' అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో (జఔఇ-ూఅక్ష) మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు. తొలిరోజు కూడా ఈ కేన్స్ క్వీన్ తన లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కొన్నేళ్లుగా కేన్స్‌లో మెరుస్తున్న ఈ భామ ఈసారి భారతీయత ఉట్టిపడేలా.. చీరకట్టుతో నుదుటిన సిందూరం పెట్టుకొని సినీప్రియుల దృష్టిని ఆకట్టుకున్నారు.



## రాఘవేంద్రుడికి పుట్టనరోజు శుభాకాంక్షలు

### నా గురూజీ అంటూ విషెస్ తెలిపిన అల్లు అర్జున్

టాలీవుడ్ దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా తన గురువుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అల్లు అర్జున్ ఒక పోస్ట్ చేస్తూ, 'నా గురుజీ రాఘవేంద్రరావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు! నా మొదటి దర్శకుడు. నన్ను సినిమాల్లోకి పరిచయం చేసిన వ్యక్తి. ఈ జీవితాంతం రుణపడి ఉంటానని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో పాటు రాఘవేంద్రరావుతో కలిసి ఉన్న ఫోటోను కూడా అల్లు అర్జున్ పంచుకున్నారు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. అల్లు అర్జున్‌ను 2003లో విడుదలైన 'గంగోత్రి' సినిమాతో రాఘవేంద్రరావు తెలుగు తెరకు పరిచయం చేశారు. ఈ చిత్రం మంచి విజయం సాధించి, అల్లు అర్జున్ సినీ కెరీర్‌కు బలమైన పునాది వేసింది. తన తొలి చిత్రాన్ని తెరకెక్కించి, తనను హీరోగా నిలబెట్టినందుకు రాఘవేంద్రరావుపై అల్లు అర్జున్ ఎప్పుడూ గౌరవాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేస్తుంటారు. ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు మరోసారి వారి మధ్య ఉన్న గురు-శిష్య బంధాన్ని స్పష్టం చేశాయి.





# రాజమౌళితో మహేశ్ మూవీ

## తదుపరి ఎవరంటూ అప్పుడే ఊహాగానాలు

'సూపర్ స్టార్' మహేష్ బాబు ప్రస్తుతం ఎస్ఎస్ రాజామౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 29 చేస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. కొన్ని కీలక షెడ్యూల్స్ పూర్తి చేశాడు జక్కన్న. కానీ ఈ సినిమా ఎప్పుడు కంప్లీట్ అవుతుంది, అసలు షూటింగ్ ఎంతవరకు వచ్చిందనే విషయంలో అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. కానీ మహేష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 30 ఎవరితో చేయబోతున్నాడనే చర్చ మాత్రం జరుగుతోంది. ఎస్ఎస్ఎంబీ 29 రిలీజ్ అయ్యాక మహేష్ బాబుకి హాలీవుడ్ రేంజ్ స్టార్ డమ్ రావడం పక్కా. కాబట్టి నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను అంత ఈజీగా తీసుకునే ఛాన్స్ ఉండదు. ఖచ్చితంగా ఎస్ఎస్ఎంబీ 30 అంతకుమించి అనేలా ప్లాన్ చేయడం గ్యారెంటీ. మరి ఆఫ్టర్ ఎస్ఎస్ఎంబీ 29ని, మహేష్ బాబుని హ్యాండిల్ చేసే దర్శకుడు ఎవరంటే.. ఇద్దరు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. లేటెస్ట్ ట్రెండ్ ప్రకారం.. ఇద్దరిలో ఎవరో ఒకరు ఫైనల్ అయ్యేలా కనిపిస్తున్నారు. పుష్ప సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసి, రాజమౌళి రికార్డ్ బ్రేక్ చేసిన సుకుమార్ మరోసారి మహేష్‌తో వర్క్ చేసే ఛాన్స్ ఉందని అంటున్నారు. వన్ నేనొక్కడినే సినిమాతో మహేష్ బాబుకి హిట్ ఇవ్వలేకపోయిన సుకుమార్.. ఈసారి ఆ ఛాన్స్‌ను వదులుకునేలా లేడు. కాబట్టి.. రాజమౌళి సినిమా తర్వాత సుకుమార్ సినిమా ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ, మహేష్ బాబుతో సినిమా చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాల్లో ఉన్నాడు. ఆ మధ్య ఓ స్టోరీ లైన్ కూడా వినిపించినట్టుగా టాక్ వచ్చింది. ప్రస్తుతం ప్రభాస్‌తో స్పిరిట్ చేస్తున్న సందీప్.. ఆ తర్వాత రణబీర్ కపూర్‌తో యానిమల్ పార్క్ చేయనున్నాడు. కాబట్టి ఎస్ఎస్ఎంబీ 30 సందీప్ చేసే ఛాన్స్ లేకపోలేదు. మొత్తంగా.. సుకుమార్, సందీప్ రెడ్డిలలో ఎవరో ఒకరు మహేష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ టేకప్ చేసేలా ఉన్నారనే చెప్పాలి. ఈ ఇద్దరు డైరెక్టర్లు చేసిన చివరి సినిమాలు పాన్ ఇండియా లెవల్లో హిట్ కొట్టాయి. కాబట్టి ఎవరు చేసినా పర్లేదు అని మహేష్ ఫాన్స్ అంటున్నారు.



# మళయాళీ ఫోటో గ్రాఫర్ రాధాకృష్ణన్ మృతి

ప్రముఖ ఫోటోగ్రాఫర్, మలయాళీ చిత్రం 'చార్లీ'లో నటుడిగా మెప్పించిన రాధాకృష్ణన్ చాక్యాత్ (53) గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన ఆకస్మిక మరణం మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపింది. ముంబైలో నివసిస్తున్న రాధాకృష్ణన్ చాక్యాత్, గత రాత్రి గుండెపోటుతో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు, సన్నిహితులు తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం ఫోటోగ్రఫీ, సినీ రంగాల్లో తీరని లోటును సృష్టించిందని సినీ ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా టాప్ టెన్ ఫోటోగ్రాఫర్‌లలో ఒకరిగా పేరుగాంచిన ఆయన, అనేక ప్రముఖ బ్రాండ్‌లకు ఫోటో షూట్‌లు నిర్వహించారు. అలాగే దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా తెరకెక్కిన 'చార్లీ' చిత్రంలో 'డేవిడ్' పాత్రతో రాధాకృష్ణన్ చాక్యాత్ నటుడిగానూ ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఫోటోగ్రఫీ, కెమెరా టెక్నిక్స్‌పై అనేక వర్క్‌షాప్‌లు, తరగతులు నిర్వహించి యువ ఫోటోగ్రాఫర్‌లకు స్ఫూర్తిగా నిలిచారు. అంతేకాకుండా, 'పిక్సెల్ విలేజ్' అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఫోటోగ్రఫీకి సంబంధించిన విలువైన సమాచారాన్ని పంచుకుంటూ లక్షలాది మంది సబ్‌స్క్రైబర్‌లను సంపాదించుకున్నారు. రాధాకృష్ణన్ చాక్యాత్ మరణ వార్తను ఆయన టీమ్ 'పిక్సెల్ విలేజ్స సంతాపం ప్రకటించింది. 'మా ప్రియమైన గురువు, స్నేహితుడు, ప్రేరణ అయిన రాధాకృష్ణన్ చాక్యాత్ మరణ వార్తను బాధాతప్త హృదయంతో తెలియజేస్తున్నాము. మా ఫోటోగ్రఫీ ప్రయాణంలో ఆయన ఒక మార్గదర్శి. ప్రపంచాన్ని లెన్స్ ద్వారా ఎలా చూడాలి, దాని ఆత్మను ఎలా బంధించాలో ఆయన మాకు నేర్పించారు. ఆయన కుటుంబానికి, స్నేహితులకు, ఆయన ఉనికితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికీ మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము' అని 'పిక్సెల్ విలేజ్' ఒక ప్రకటనలో పేర్కొంది.



## డైరెక్టర్ బాబీకి చిరు కానుక

మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీకి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. చిరంజీవికి స్వయంగా ఫ్యాన్ అయిన బాబీ.. ఫ్యాన్ బాయ్ సినిమా అంటూ గతంలో చిరుతో వాల్తేరు వీరయ్య మూవీ తీసి మంచి హిట్ ఇచ్చాడు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ మంచి సాన్నిహిత్యం కొనసాగుతోంది. త్వరలోనే చిరుతో మరో మూవీ తీసేందుకు కూడా రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలోనే చిరంజీవి డైరెక్టర్ బాబీకి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. తాజాగా ఆ ఫొటోలను పంచుకున్నాడు బాబీ. చిరంజీవి ఖరీదైన వాచ్ ను బాబీకి గిఫ్ట్ ఇచ్చాడు. దీనిపై బాబీ స్పెషల్ ట్వీట్ చేశాడు. 'చిరంజీవి గారి నుంచి నాకు మెగా సర్ ప్రైజ్ వచ్చింది. ఈ బహుబతికి అస్సలు వెలకట్టలేను. థాంక్యూ అన్నయ్య. ఈ గిఫ్ట్ ను ఎప్పటికీ గుర్తుంచుకుంటా' అంటూ రాసుకొచ్చాడు బాబీ. ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి గతంలో చాలా మందికి ఇలాంటి గిఫ్ట్ లు ఇచ్చారు. ఇంటికి పిలిచి భోజనాలు పెట్టి వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. ఇప్పుడు బాబీకి కూడా అలాంటి గిఫ్ట్ తో ఎంకరేజ్ చేశారని ఆయన ఫ్యాన్స్ అంటున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685